# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 80 | గురువారం 20-03-2025 | పేజీలు : 12 | వెల-6




# గేట్స్ - ఏపీ

ఆంధ్రప్రదేశ్‌తో 'గేట్స్ ఫౌండేషన్' చేతులు కలిపింది. కీలక రంగాల్లో అభివ ృద్ధి సాధించేందుకు, సమర్థంగా సేవలందించడంలో ప్రభుత్వానికి సహకరించేందుకు ముందుకు వచ్చింది. ఆరోగ్య సంరక్షణ, మెడికల్ టెక్నాలజీ, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినియోగం పెంపొందించడం, క ృత్రిమ మేధ (ఏఐ) వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ఉమ్మడి కార్యాచరణ ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ నిర?యించాయి. బుధవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, గేట్స్ ఫౌండేషన్ అధినేత, మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ సమావేశమయ్యారు. దాదాపు గంట సేపు కీలక చర్చలు జరిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ అవగాహన ఒప్పంద పత్రం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. ఆయా రంగాల్లో ఖర్చు తగ్గించడంతో పాటు విస్త ృత ప్రయోజనాలు కలిగేలా పనిచేయనున్నాయి.

- గేట్స్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం ఒప్పందం
- విద్య, వైద్యం, సాగు రంగాల్లో టెక్నాలజీ వినియోగానికి సహకారం
- ఢిల్లీలో బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటీ
- ఈ ఒప్పందం చరిత్రాత్మకం
- స్వర్ణాంధ్ర సాధనలో కీలక పాత్ర
- అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆధునిక టెక్నాలజీ వినియోగం
- సమర్థంగా, వేగవంతంగా సేవలు
- త్వరలో రాష్ట్రానికి బిల్ గేట్స్ రాక
- 1995 నుంచి స్నేహ బంధం: సీఎం
- టెక్నాలజీ వినియోగంలో చంద్రబాబు దార్శనికుడు: గేట్స్

## రేషన్ కార్డులు కాదు.. పాపులర్ కార్డులు!



- తలసరి ఆదాయం పెరుగుతోంది.. అయినా 75% జనాభా దారిద్ర్య రేఖకు దిగువనా?
- సబ్సిడీలు అనర్హుల జేబులు నింపరాదు: సుప్రీం



# ఏపీలో పారిశ్రామిక నవశకం

- అశోక్ లేల్యాండ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- వైసీపీ పాలనలో పారిశ్రామికరంగం దెబ్బతింది
- పలు సంస్థలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయాయి
- చంద్రబాబు సీఎం కావడంతో మళ్లీ ఏపీ బ్రాండ్
- పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పిస్తున్నాం
- వ్యాపార అనుకూల వాతావరణం సృష్టిస్తున్నాం
- ప్రభుత్వంపై నమ్మకంతో 7 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఎస్క్రో ద్వారా ప్రోత్సాహకాలు నేరుగా జమ: లోకేశ్

అశోక్ లేల్యాండ్ ప్రారంభంతో ఏపీలో పారిశ్రామిక నవశకం ప్రారంభమైందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ సంస్థ ప్రారంభం కావటం రాష్ట్ర పారిశ్రామికరంగ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని చెప్పారు. విజయవాడ మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బస్ బాడీ ప్లాంట్‌ను బుధవారం లోకేశ్ ప్రారంభించారు. అంతకుముందు ఆ కంపెనీ తయారు చేసిన డబుల్ డెక్కర్ బస్సులో ప్లాంటును సందర్శించారు. ఆవరణలో మొక్క నాటారు. రిబ్బన్ కట్ చేసి ప్లాంటును ప్రారంభించారు. తర్వాత అశోక్ లేల్యాండ్ తయారు చేసిన ఎంఎసఆర్టీసీ బస్సులను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు. 'టీడీపీ ప్రభుత్వ హయాంలో మల్లవల్లిలో 1,360 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్క్‌ను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసింది. టీడీపీ ప్రభుత్వం 450కు పైగా కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటే వైసీపీ వేధింపుల కారణంగా చాలావరకు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రాలేదు.

-మిగతా 2లో

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

- శాసనసభలో వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి
- ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం
- రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చినట్లు వెల్లడి



2లో

రాష్ట్రంలోప్రైవేటు విశ్వ విద్యాల యాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు–2025ను మంత్రి శాసనసభలో





# హామీలకు గ్యారెంటీ!

- మొత్తం బడ్జెట్ రూ.3,04,965 కోట్లు.. ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.లక్ష కోట్లు
- ఆరు హామీలతోపాటు యువ వికాసానికి నిధులు
- 5 లక్షల మంది యువతకు ఒక్కొక్కరికి 3 లక్షలు
- సమీకృత గురుకులాలకు 2900 కోట్లు
- ఇందిర గిరి జల వికాసానికి 600 కోట్లు
- ఇటీవల ప్రారంభించిన పథకాలకు కేటాయింపులు
- బడ్జెట్లో రైతులు, యువత, మహిళలకు ప్రాధాన్యం
- కూలీలకు 600 కోట్లతో ఆత్మీయ భరోసా
- ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం.. 12,571 కోట్లు
- విద్యా రంగానికి పెద్దపీట.. ఎమ్మెల్యేలకూ నిధులు
- అంచనాలకు దూరంగా పన్ను, పన్నేతర రాబడి
- కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, వాటాల్లో ఊరట
- 2025-26 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

వివరాలు 2లో

# నేతన్నలకు నిరాశే..



తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తొలి బడ్జెట్ ఓట్ అన్ అకౌంట్‌గా ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఈసారి 2025-26 బడ్జెట్ కొత్త సంక్షేమ పథకాలకు దారులు వేస్తుందని భావించినా నిరాశే మిగిలింది. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలే సంబంధించిన కేటాయింపులు మినహా భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల ప్రస్తావన లేకపోవడంతో జిల్లా ప్రజలు నిరాశ చెందారు. బుధవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిశ్రమ స్పందననే కలిగించింది. బడ్జెట్ జనరంజకంగా ఉందని కాంగ్రెస్ పక్షం, బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకులు అసంత ృప్తినే వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటీలతో



## రైతు భరోసాకు పెరిగిన నిధులు

- గతంలో ఏడాదికి 15 వేల కోట్లు..
- ఈసారి బడ్జెట్‌లో 18 వేల కోట్లు

# ఏపీలో పారిశ్రామిక నవశకం

ఆ పాలనలో నష్టపోయిన పారిశ్రామిక సంస్థల్లో అశోక్ లేల్యాండ్ కూడా ఒక టి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలోనే అత్యధిక పన్ను చెల్లింపుదారులలో ఒకరైన అమరరాజా, లులు వంటి భారీ పెట్టుబడిదారీ సంస్థలు తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్నాయి. జాకీ వంటి కంపెనీలు కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటంతో మళ్లీ ఏపీకి 'బ్రాండ్' వచ్చింది. అశోక్ లేల్యాండ్ అత్యాధునిక బస్సు తయారీ కర్మాగారం ప్రారంభోత్సవానికి రావటం గొప్పగా భావిస్తున్నా. పాదయాత్ర సందర్భంగా మల్లవల్లికి వచ్చినపుడు అశోక్ లేల్యాండ్‌ను తిరిగి తీసుకువస్తానని హామీ ఇచ్చాను. ఆ ఎన్నికల హామీ నెరవేరినందుకు సంతోషంగా ఉంది' అని చెప్పారు.

**4,800 బస్సుల తయారీ సామర్థ్య** ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. 'రాష్ట్రానికి కొత్త పెట్టుబడుదారులను ఆహ్వానించే ముందు వారిలో విశ్వాసాన్ని కలిగించే చర్యలు చేపడుతున్నాం. ఈ ప్లాంట్ అశోక్ లేల్యాండ్‌కు మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. కేటాయించిన 75 ఎకరాల్లో మొదటి ఫేజులో 40 ఎకరాల్లో ప్లాంటును అభివృద్ధి చేశారు. ఈ ప్లాంట్‌కు ఏటా 4,800 బస్సులను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. మొదటిదశలో 600 ఉద్యోగాలు వచ్చాయి. రెండో దశలో 2 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికవేత్తలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడంపై దృష్టి సారించాం. ఫలితంగా ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్ వంటి ప్రధాన సంస్థలు రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. ఈ కంపెనీల ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పైన, మా ప్రభుత్వ నాయకత్వంపైనా నమ్మకం ఉంచినందుకు అశోక్ లేల్యాండ్, హిందూజా గ్రూప్ అధినేతలు అశోక్ హిందూజా, ధీరజ్ హిందూజా, సోమ్ హిందూజా, షేను అగర్వాల్, గణేశ్ మణి, స్విచ్ మొబిలిటీకి చెందిన మహేష్ బాబులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఇకపై పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఎస్క్రో ఎకౌంట్ ద్వారా నేరుగా జమ చేస్తాం' అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఎండీ అభిషిక్త్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ హిందూజా, ధీరజ్ హిందూజా, ఎండీ షేనూ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# గేట్స్- ఏపీ

**అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తాం** బిల్ గేట్స్‌తో సమావేశం తర్వాత చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిల్ గేట్స్‌తో సమావేశం అదుర్తేంగా, ఫలవంతంగా జరిగిందని, తమ మ?ధ్య కుదిరిన ఒప్పందం చరిత్రాత్మకమైనదని అభివరి?ంచారు. 1995 నుంచీ బిల్ గేట్స్‌తో తనకు స్నేహ సంబంధాలున్నాయని, తమ భేటీ కొనసాగుతూ వస్తోందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన విషయంలో ప్రజా సంక్షేమం, సేవలు సమర్థంగా, వేగంగా అందించేందుకు అధునాతన టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్‌లో ఎదుర్కొనే సమస్యలను కూడా దీనివల్ల పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. 2047 కల్లా స్వరా?ంధ్రప్రదేశ్ సాధించాలనే లక్ష్యానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, తమ లక్ష్యం సాధించేందుకు బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ఏర్పడిన ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు. తనకు సమయం ఇచ్చి తన అభిప్రాయాలను పంచుకున్నందుకు, ఏపీ ప్రగతికి మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు అంగీకరించారని, తిరుపతిని కూడా సందర్శించాలని కోరానని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ ఎంఓయూ ద్వారా ఏఐ ఆధారిత పాలన, ఆరోగ్య, వ్యవసాయ, విద్యా రంగాల్లో గణనీయమైన ఫలితాలను సాధించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా అనుసరించదగ్గ ప్రభావం చూపుతుందని చంద్రబాబు చెప్పారు.

**భాగస్వామ్య సంస్థలకు అండ** ఎంఓయూ ప్రకారం ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాల్లో అధునాతన టెక్నాలజీని అందించే భాగస్వామ్య సంస్థలను గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం గుర్తిస్తాయని, ఈ సంస్థలకు ఫౌండేషన్ మద్దతు అందిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆరోగ్య రంగంలో అధునాతన టెక్నాలజీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు వివరించాయి. వ్యవసాయ రంగంలో ఏఐ ఆధారిత సలహా వేదికలతో పాటు వ్యవసాయాన్ని, వనరుల నిర్వహణను సమర్థంగా చేపట్టేందుకు ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ఏర్పాటు చేస్తారని తెలిపాయి.

**ఏపీ ఆదర్శంగా నిలుస్తుంది: బిల్ గేట్స్**వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక దృక్పథంతో కోరుకోవడం హర్షణీయమని బిల్ గేట్స్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన, స్థానికంగా ఉత్పత్తి చేసే వైద్య పరికరాల ద్వారా అణగారిన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచాలని నిర?యించడం ముఖ్యమైన విషయమన్నారు.తర్వాత చంద్రబాబు అమరావతి బయలు దేరారు.

సమావేశంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, ఎంపీ కృష?దేవరాయలు, రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, సీఎంవో అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**జేపీ నడ్డాతో గేట్స్ సమావేశం**

కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాతో బిల్ గేట్స్ సమావేశమయ్యారు. ఆరోగ్య రంగంలో భారత్ పురోగతి గురించి చర్చించినట్టు నడ్డా 'ఎక్స్'లో పోస్టు చేశారు. బిల్ గేట్స్‌తో భేటీ అదుర్తేం: బాబు అమరావతి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గేట్స్ ఫౌండేషన్ అధినేత బిల్ గేట్స్‌తో సమావేశం అదుర్తేంగా జరిగిందని చంద్రబాబు 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామని పేర్కొన్నారు. 'స్వరా?ంధ్రప్రదేశ్ 2047 విజన్‌ను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు' అని బాబు పేర్కొన్నారు

# నేతన్నలకు నిరాశే..

అధికారంలోకి వచ్చి అమలు చేస్తున్నా పథకాలపైనే కేటాయింపులు సాగాయి. కొత్త పథకాలు కొత్త ఉత్సాహాన్ని నింపలేక పోరుందనే విమర్శలు వచ్చాయి.

**వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి వేగవంతం...** దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే శ్రీకారం చుట్టింది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇతర మంత్రులు పనులకు శంకుస్థాపనలు చేశారు. బడ్జెట్‌లో వేములవాడ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు ప్రస్తావించారు. అందుకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖకు రూ.190 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈమేరకు మరికొన్ని నిధులు దేవాలయానికి కేటాయిస్తారని భావిస్తున్నారు.

**నేతన్నలకు నిరాశే...** కేంద్ర ప్రభుత్వం మెగా పవర్‌లూం క్లస్టర్‌ను ప్రతి బడ్జెట్లలో ఊరించి వెక్కిరిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్లను టెక్స్‌టైల్ జోన్‌గా మార్చే ప్రతిపాదనలు రూపొందించినా పెండింగ్‌లోనే ఉండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మరమగ్గాల పరిశ్రమపై దృష్టిపెడుతుందని సిరిసిల్ల వస్త్ర పారిశ్రామికులు, కార్మికులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. రాష్ట్ర బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపు చేయలేదు. గత ప్రభుత్వ హాయంలో అందించిన ప్రభుత్వ అర్డర్లను నిలిపివేసిన సందర్భంలో గత సంవత్సరం కొనసాగిన అందోళనల ఫలితంగా మళ్లీ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చేయూతను ఇవ్వడం మొదలైంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను బడ్జెట్‌లో ప్రస్తావించారు. చేనేత మరమగ్గాల కార్మికుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ చేనేత అభయ హస్తం పథకాన్ని అమల్లోకి తెచ్చింది. నేతన్న పొదుపు, తెలంగాణ నేతన్న భద్రత, నేతన్నకు భరోసా, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. మరమగ్గాల కార్మికుల బకాయిలు పద్ద పది శాతం నూలు సబ్సిడీ రూ 37.49 కోట్లు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేత కార్మికుల కోసం వేములవాడలో రూ.50 కోట్ల కారాస్ ఫండ్‌తో యారన్ డిపో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వశక్తి సంఘాల్లో ఉన్న 64.7 లక్షల మంది సభ్యులకు యేటా రెండు చీరలు ఇవ్వాలని నిర?యించామని వాటి ఉత్పత్తి బాధ్యత నేతన్నలకు అప్పగించాలని నిర?యించడంతో పాటు బడ్జెట్‌లో రూ 371 కోట్లు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

**డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మోక్షం..** గత ప్రభుత్వం ఐదేండ్ల పాటు నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని ఆశలు రేకెత్తించి నిరాశ మిగిల్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాలకు నిధులు కేటాయించి అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. దీని ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 702 ఇండ్లు నిర్మాణ దశలో ఆగిపోయాయి. ఈ ఇండ్లకు మోక్షం కలుగుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇండ్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపులు** ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఫించన్లు, రేషన్ కార్డులపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. మహాలక్ష్మీ పథకంలో గ్యాస్ సిలెండర్లు రూ 500లకే పంపిణీ, గృహాజ్యోతి 200 యూనిట్ల విద్యుత్ మినహాయింపు, రాజీవ్ అరోగ్య శ్రీ రూ 5 లక్షల నుంచి పది లక్షలకు పెంపు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీ సంక్షేమం, సన్నవడ్లకు బోనస్‌లతో పాటు భూభారతితో భూ సమస్యల పరిష్కారం వంటివి ప్రస్థావించారు. విద్యారంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ల ఏర్పాటును ప్రస్థావించారు. విద్యారంగంతో పాటు మహిళ సంక్షేమంపై దృష్టి పెట్టారు. డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీస్, ఇన్సూరెన్స్ ట్రెయినింగ్ కోర్సులు కూడా అందించడానికి కాలేజీల ఎంపికపై పేర్కొన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లు, డిజిటల్ ఉపాధి కేంద్రాలు, ఏర్పాటు చేయనున్నారు. ఇందిరా మహిళ శక్తి ద్వారా స్వశక్తి సంఘాలకు అందిస్తున్న ప్రొత్సహాలే కాకుండా వ్యాపార రంగాల్లో మినీ గోదాములు, రైస్‌మిల్లులు, ఏర్పాటుకు ఊతమిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు భీమా సౌకర్యం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్వహణలు అన్నీ రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కోనడంతో పాటు మహిళ శిశు సంక్షేమ శాఖకు రూ 2862 కోట్లు ప్రతిపాదించారు.

**అంగన్‌వాడీల్లో కొలువులు...** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్నా టీచర్లు, సహాయకుల పోస్టులను భర్తీకి అదేశాలు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. జిల్లాలో 43 టీచర్లు, 174 ఆయా ల పోస్టుల ఖాళీలు భర్తీ కానున్నాయి. దీంతో పాటు త్వరలోనే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్-3 సంబంధించిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

**టూరిజంపై ఆశలు** తెలంగాణ ప్రభుత్వం పర్యాటక అభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీని అవిష్కరించినట్లు పేర్కొంది. టూరిజం అభివృద్ధిలో రూ.775 కోట్లు ప్రతిపాదించారు. ఇందులో జిల్లాలో ప్రారంభించి అసంతృప్తిగా మిగిలిన మిడ్ మానేరులోని జల విహారానికి మోక్షం వస్తుందని భావిస్తున్నారు.

**వ్యవసాయ రంగంలో ప్రోత్సాహకాలు** వ్యవసాయ రంగంలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అందించడంతో పాటు సన్నవడ్లకు రూ 500 బోనస్ చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. అయిల్ ఫాం సాగును ప్రొత్సహించడమే కాకుండా రూ 2 వేల వరకు టన్నుకు అదనంగా లబ్ధి చేకూరే విధంగా ప్రొత్సహం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువులు, పశు సంవర్ధక శాఖకు భారీగానే బడ్జెట్ కేటాయించారు.

# హామీలకు గ్యారెంటీ!

తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మొత్తం రూ.86 లక్షల కోట్లు. పదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేస్తాం. ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే తెలంగాణ నమూనా. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 'తెలంగాణ రైజింగ్-2050' ప్రణాళికతో ముందడుగు వేస్తున్నాం. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించాం. రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపేందుకు అందరూ సహకరించాలి.

– **ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క** రైతుకు భరోసా, బోనస్! రైతు కూలీలకు చేయూత! మహిళలకు మహాలక్ష్మి.. గృహ జ్యోతి! యువతకు రాజీవ్ యువ వికాసం! నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు.. కల్యాణ లక్ష్మి.. ఆరోగ్యశ్రీ! వెరసి.. ఎన్నికల ముందు హామీ ఇచ్చి.. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు ప్రభుత్వం బడ్జెట్లో నిధుల గ్యారెంటీ ఇచ్చింది! ఆయా పథకాలకు తగినన్ని నిధులు కేటాయించింది! విద్యకు పెద్దపీట వేసింది! ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమానికే ఐదో వంతు నిధులను కేటాయించింది! యువతకు ఉపాధి చూపుతూ.. రైతుకు 'భరోసా' కల్పిస్తూ.. మహిళల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తీర్చిదిద్దింది. సంక్షేమానికి, అభివృద్ధికి జోడు గుర్రాల తరహాలో ప్రాధాన్యమిచ్చింది! 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)ను శాసనసభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కబీ శాసన మండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం ప్రవేశపెట్టారు. మొత్తం వ్యయాన్ని రూ.3,04,965 కోట్లుగా ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. అలాగే, జీతాలు, పింఛన్లు, ఇతరత్రా ఖర్చుల వంటి నిర్వహణ పద్దు రూ.1,30,154 కోట్లు కాగా.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులిచ్చే ప్రగతి పద్దు రూ.1,74,811 కోట్లు!! ప్రస్తుత (2024-25) ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం గత ఏడాది రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే, ఆశించిన మేర ఆదాయం రాకపోవడం, వ్యయాన్ని కూడా తగ్గించుకోవాల్సి రావడంతో ఈ బడ్జెట్‌ను రూ.2,65,934 కోట్లకు కుదించింది. అయినా.. రూ.39,030 కోట్ల (14.67%)ను పెంచి ఈ ఏడాది బడ్జెట్‌కు రూపకల్పన చేసింది. బడ్జెట్‌లో విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, సాగునీటి పారుదల, పురపాలక- పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ రంగాలకు ప్రాధాన్యమిచ్చింది.

**గ్యారెంటీలకే లక్ష కోట్లు!** సర్కారు ఆరు గ్యారెంటీలతోపాటు ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.1,04,329 కోట్లను కేటాయించింది. మొత్తం బడ్జెట్లో ఇది 34.21 శాతం కావడం గమనార్హం. ఇందులో ఆరు గ్యారెంటీ (రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యానికి బోనస్, ఆరోగ్యశ్రీ, సబ్సిడీ సిలిండర్, ఆత్మీయ భరోసా)లకే రూ.56,084 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొంది. వీటితోపాటు రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా గురుకులాలు, 100 శాతం సౌర శక్తి గ్రామాలు, ఇందిరా గిరి జల వికాసం, టూరిజం ప్రాజెక్టులు, నగరాభివృద్ధి పథకాలకూ నిధులు కేటాయించింది. నిజానికి, ఇవన్నీ కొత్త పథకాలే అయినా.. బడ్జెట్‌కు ముందే వీటిని ప్రారంభించేసింది. అందుకే, ఈ బడ్జెట్లో తొలిసారిగా నిధులు కేటాయించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందించే 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5 లక్షల మందికి ఉపాధి కల్పించడానికి ఈ బడ్జెట్లో ఆయా సంక్షేమ శాఖల ద్వారా రూ.6000 కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేసింది.

## మర్రి రాజశేఖర్ రాజీనామా వెనక్కి తీసుకోవాలని కోరిన బొత్స

ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యాక వైసీపీ నుంచి వలసలు భారీగా కొనసాగుతున్నాయి. జగన్ నాయకత్వంలోని వైసీపీ నుంచి తాజాగా మరో వికెట్ పడింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

దీనిపై శాసనమండలిలో విపక్షనేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు. రాజీనామా ఉపసంహరించుకోవాలని మర్రి రాజశేఖర్ ను కోరారు. అయితే మర్రి రాజశేఖర్... బొత్స విజ్ఞప్తికి స్పందించలేదని తెలుస్తోంది.

వైసీపీకి ఇటీవల కాలంలో నలుగురు ఎమ్మెల్సీలు దూరమయ్యారు. ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామాతో ఆ సంఖ్య ఐదుకి పెరిగింది. పోతుల సునీత, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణచక్రవర్తి, కర్రి పద్మశ్రీ వైసీపీకి రాజీనామా చేయడం తెలిసిందే.

చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జిగా మాజీ మంత్రి విడదల రజనిని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. రజని నియామకం తర్వాత మర్రి రాజశేఖర్ వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకురావడం జరిగింది. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం. బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని అనుకున్నప్పుడు... కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని కోరడం జరిగింది. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ గా గుర్తించాలని కోరడం జరిగింది. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు

## మైనర్ బాలికలను వ్యభిచార రొంపి లోకి దింపుతున్న ముఠా అరెస్ట్

### వరంగల్ నగరంలో

### వ్యభిచార ముఠాను నిర్వహిస్తున్న కీలక నిందితురాలు ముస్కు లతను అదుపులోకి తీసుకున్నారు.



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 19 పల్లె వెలుగు** మైనర్ లతో వ్యభిచారం చేయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని మైనర్ సెక్స్ రాకెట్ ఏర్పాటు చేసేందుకు ఓ యువతితో ప్లాన్ వేసిన ముఠా. తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ సహాయంతో ఓ మైనర్ బాలికను ట్రాప్ చేసిన యువతి తన లవర్ తో కలిసి మైనర్ బాలికకు మద్యం, గంజాయికి అలవాటు చేసింది. అంతే కాకుండా మైనర్ బాలికను నర్సంపేట తీసుకెళ్ళి గంజాయి తాగించి అత్యాచారానికి కూడా పాల్పడ్డారు. మార్చి 11న జరిగిన ఈ పాశవిక ఘటనను సీరియస్ గా తీసుకున్న వరంగల్ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. మార్చి 11వ తేదీ వరంగల్ లోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ బాలిక మిస్సింగ్ కి సంబంధించి ఫిర్యాదు రాగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు. దర్యాప్తు చేసిన పోలీసులు కిడ్నాప్ కు గురైన మైనర్ బాలిక ని ములుగు క్రాస్ దగ్గర గుర్తించారు.తదుపరి బాలికని విచారించగా తనను కొంతమంది కిడ్నాప్ చేసి గంజాయి తాగించి ఆపైన అత్యాచారం చేసారని తెలిపింది. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందుతుల కోసం గాలించారు.ఈ క్రమంలో దామెర మండలానికి చెందిన పడుపు వృత్తి చేసే మస్కు లతను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. లతతో పాటు తన దగ్గర ఉన్న మరో మైనర్ నిందితురాలిని కూడా అదుపులోకి తీసుకున్నారు. మైనర్ నిందితురాలు సాయంతో లత బాలికను కిడ్నాప్ చేసినట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. బాధిత బాలికతో ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టు పోలీసుల విచారణలో తెలిపింది. ఈ కిడ్నాప్ ప్లాన్ లో మైనర్ నిందితురాలి లవర్ హస్తం కూడా ఉందని గుర్తించారు పోలీసులు. మైనర్ నిందితురాలు లవర్ అబ్దుల్ అఫ్నాన్ సాయంతో మైనర్ బాలికకు మందు, గంజాయి అలవాటు చేసి తమ ట్రాప్ లో పడేలా చేశారని తెలిపారు పోలీసులు. ఆ తర్వాత స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. అత్యాచారం చేసే సమయంలో వీడియో రికార్డ్ చేసారని..ఈ ఘటన గురించి ఎవరికైనా చెప్తే.. వీడియోలు బయట పెడతామని బెదిరించినట్లు తెలిపింది బాలిక. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు ముఠాలో కీలక నిందితురాలు లత, నవ్యతో పాటు అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ లను అరెస్టు చేసిన పోలీసులు ప్రధాన నిందుతురాలు ముస్కు లత ఇంటి వద్ద 4300 కండోమ్ పాకెట్స్ తో పాటు రూ. 7వేల 500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా ఒక బ్రేజా కారు, 4 మొబైల్ ఫోన్ లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# సునీతా విలియమ్స్‌కు ఏపీ అసెంబ్లీ అభినందనలు

### సుదీరె నిరీక్షణ తర్వాత భూమికి చేరుకున్న సునీత, బుచ్ విల్మోర్ ఇద్దరు వ్యోమగాములకు అభినందనలు తెలిపిన ఏపీ అసెంబ్లీ

### వ్యోమగాముల జీవితం మానవాళికి సూర్తిదాయకమన్న స్పీకర్

### అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, పరిశోధనలపై ప్రశంసలు

తొమ్మిది నెలల సుదీరె నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరుకున్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఏపీ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. ఇద్దరు వ్యోమగాములు పుడమికి సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి సూర్తిదాయకమని ప్రశంసించారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. కాగా, తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీతతో పాటు మరో ముగ్గురితో భూమికి బయల్దేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా సముద్ర తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే.



# రచయిత చారులతతో ఒక రోజు.

**మంత్రాలయం మార్చి19 పల్లె వెలుగు (ప్రతినిధి)** మొదటి నవల రాయటంతో చారులత చేతులు నొప్పి పెడుతున్నాయి. అయినా రెండో నవల రాసింది. అది అచ్చయిన కొన్నాళ్ళకే తను చనిపోయింది భర్తను వదిలేసి మరో పెళ్ళికి విలువ లేదని కూడా అంటుంది. చారులత ఆరోజుల్లో అలా రాయటం చాలా సాహసం కదా! 'నిజమేనమ్మా!' ఆమెకు మీరంటే చాలా గౌరవం కదా, ఆనవల రాయడంలో మీ స్నేహం ఇచ్చిన ప్రేరణ ఉందంటారా?' ఆయన ఆలోచనలో పడ్డాడు. చివరికి, 'నాకు తెలీదమ్మా!' అన్నాడు. మీరామెను ప్రేమించారా?' ఆయన ముఖం ఎర్రబడ్డది. తెగిన గొలుసులో ఒక్కొక్క లింకూ దొరుకుతోంది. మసక మసకగా ఉన్న దశ్యం స్పష్టపడుతోంది. నేను మళ్ళీ చారులత మనవడి ఇంటికి వెళ్ళాను. ఓపాత ఫోటో తెచ్చి నాచేతికి ఇచ్చాడు శంకరయ్య. పదహారేళ్ళ అమ్మాయి. అచ్చం సాకవ్వ వరి?ంచినట్టే ఉంది. తుప్పుపట్టిన ఒక ఫౌంటెన్ పెన్ కూడా నా చేతిలో పెట్టాడు అతడు. 'ఈ పెన్నూ, ఫోటో నాకిస్తారా' ఆశగా అడిగాను. వాళ్ళకు వాటి విలువ తెలీదు. వెంటనే ఇచ్చేశారు. వాటిని జాగ్రత్తగా బ్యాగులో పెట్టుకుని బయటికి నడిచా. బస్సు సిద్ధంగా ఉంది. నేను ఎక్కగానే బయల్దేరింది. సంపిగెహళ్ళి అనే కుగ్రామంలో మగ్గిపోతున్న చిన్ని పావురం రెక్కలు విప్పుకుని ప్రపంచాన్ని చుట్టిరావటానికి బయల్దేరుతోంది.



## మహిమాన్విత పుణ్యక్షేత్రం మంత్రాలయం.

### -పెరిగిన మద్యపానం, వ్యభిచారం

**మంత్రాలయం మార్చి19 పల్లె వెలుగు (ప్రతినిధి)** చతుర్యుగ సమ్మేళనమై మహోన్నతంగా విరాజిళ్ళుతూ మహిమాన్వితమైన (నాటిమంచాల) నేడు మంత్రాలయంగా పేరుగాంచి దేశవిదేశాల ద ృషి‘ని ఆకర్షిస్తూ విశ్వవ్యాప్తమైంది. ఇంతటి విశిష్టతను సంతరించుకొన్న ఈక్షేత్రం నేడు మద్యం మత్తులో మునిగి తేలుతోందని స్థానికులు అభిప్రాయపడటం గమనార్హం. మంత్రాలయం, పరిసరాల గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు వేలిశాయి. ఇది చాలదన్నట్లు స్థానికంగా ఉన్న ఇళ్ళపై స్టే రూములు రూపుదిద్దు కొంటున్నాయి. దీనిపై కర్నూలు జిల్లా కేంద్రంలో ఉన్న కుడా కార్యాలయం అధికారులు, సిబ్బంది ఈ క్షేత్రంలో పర్యటించి స్టేరూముల పేరున కట్టిన వాటి వివరాలను సేకరించడం జరిగింది. దీనిపై అందిన సమాచారం మేరకు స్టేరూములను సీజ్ చేసి, వాటి యజమానులపై ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## ఆలయాల్లో మూలవిరాట్

**మంత్రాలయం మార్చి19 పల్లె వెలుగు** భూమిలో ఎక్కడైయితే విద్యుత్ తరంగాలు, అయస్కాంత తరంగాలు కలుస్తాయో అక్కడ మూల విరాట్ ఉంటుంది. ప్రతిషి‘ంచే ముందు రాగి రేకులను కాల్చి ఉంచుతారు. అవి ఈతరంగాలకు ప్రేరకాలుగా పని చేస్తాయి. **2.ప్రదక్షిణ :** మనం గుడి చుట్టు గడియారం రీతోలో తిరిగినపుడు ఆతరంగాల శక్తి మన దేహానికి వస్తుంది. గుడిలోనే దేవుడు వుంటాడా అనేది ఒక వాదన. ఎక్కడైన వుంటాడు కాని ఈ దేవాలయ దర్శనం అందుకు పెట్టారు. పుణ్యక్షేత్రాలు వైధిక సాంప్రదాయాల మీద ఆధారపడి వుంటాయి. యివి మనశరీరం లోని షఠ్ చక్రాలను ప్రభావితం చేస్తాయి. **3.ఆభరణాలతో దర్శనం :** ఆడవారిని మగవారిని నగలు వేసుకుని గుడికి వెళ్ళమనేది మన సంపదను చూపించ డానికి కాదు.. బంగారం వంటివి ఈ తరంగాలను బాగా గ్రహిస్తాయని.

**4.కొబ్బరి కాయ :** ఇది స్వఛతేకు గుర్తు. పైటెంక మన అహంకారాన్ని. దాన్ని పగలగొడితే వచ్చే కొబ్బరి మన కల్మషం లేని మనసును, అవతలి వారి ప్రేమ కొబ్బరి నీళ్ళంత తియ్యగా ఉంటాయి అనడానికి సంకేతం. **5.మంత్రాలు :** ఉదాహరణకు మనం ఒక ఫోన్ నెంబర్ గుర్తుంచుకోవాలి అంటే 96.. 26.. అలా ఒక పద్ధతిలో అమరుస్తాం. అంటే మనకి తెలియకుండానే న్యూరాన్స్ ని ఆక్టివేట్ చేసి డేటాని దాస్తున్నాం. అదే విధంగా మంత్రోచ్ఛారణలు అక్షర నియమంతో ఒకలయను కల్గి నీవురోన్ లను ఉత్తేజ పరువస్తాయి.

**6.గర్భగుడి:** ద్వారం ఒక వైపుకు ఉండటం ఎన్నో ఔషధ గుణాలు. హారతి తీసుకునేటపుడు ఇలాఎన్నో.. పంచామ ృతంతో అభిషేకం చేసినవి తీర్థంగా ఇస్తారు.

## యూకేఎస్ స్టోన్ మార్బుల్స్,టైల్స్ గ్రానైట్స్ ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 19** ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని స్థానిక దువ్వూరు రోడ్డు నందు ధీరజ్ రెడ్డి గారు మరియు రాజా రెడ్డి గారు ఏర్పాటు చేసిన నూతన %ఖఖ ఝూచీజు ఇ% మార్బుల్స్,టైల్స్,గ్రానైట్స్ షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ పాతకోట బంగారు రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ కొత్తపల్లె వార్డు మెంబర్ తిరుపాల్ రెడ్డి గారు మరియు వైయస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షులు ద్వార్షల గురునాథ్ రెడ్డి గారు మరియు వైయస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## స్కూటర్ను ఢీకొన్న లారీ ఇద్దరికీ గాయాలు



**దువ్వూరు పల్లె వెలుగు మార్చి 19** మండల కేంద్రమైన దువ్వూరులోని కళ్యాణ మండపం సమీపంలో ఇద్దరు వ్యక్తులు వస్తుండగా లారీ ఢీకొనగా ఇద్దరికీ గాయాలయ్యాయి లారీ పారిపోతుండగా పోలీసు వారు వెంబడించి పట్టుకున్నారు. గాయపడ్డ వారిని ప్రొద్దుటూరు హాస్పిటల్కు అంబులెన్స్ ద్వారా తరలించారు

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కరపత్రం ప్రచారం. డివైఎస్ఎఫ్



**( జమ్మలమడుగు పల్లె వెలుగు మార్చి 19)** మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని ఈనెల 21న శుక్రవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం నాడు రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను పట్టణంలో కాలేజీలు నందు కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గురించి దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప యోధుడు షహీద్ భగత్సింగ్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాన శిబిరానికి విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత తరుణంలో రక్త కొరతతో దేశంలో సరైన సమయానికి రక్తమందుక ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉంటున్నారు అటువంటి వారికి రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాతలుగా నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ జగన్ రాఘవేంద్ర సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యకు పరిష్కారం లేదా




**మంత్రాలయం మార్చి19 పల్లె వెలుగు** మంత్రాలయం మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అంజిబాబు, పెద్దకడబూరు సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి తిక్కన్నలు డిమాండ్ చేశారు మంత్రాలయం మండలంలోని మాధవరం చెట్నిపల్లి మంత్రాలయం గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు ఈసందరరేగా వారు మాట్లాడుతూ పక్కనే తుంగభద్ర నది ప్రవహిస్తూ ఉన్నప్పటికీ మాధవరం గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియ జేశారు మండలంలోని కలుదేవకుంట గ్రామంలో మంచినీటి సమస్య కోసం మహిళలు రోడ్డు ఎక్కిన పరిస్థితి ఉందని తెలిపారు అలాగే మాధవరం గ్రామంలో దళిత కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు సిమెంటు రోడ్లు వేసినప్పటికీ కాలువలు మురుగునీరు అలాగే నిలబడి వ్యాధులు ప్రబలడానికి కారణం అవుతున్నాయని తెలిపారు అలాగే మాధవరంలో ఇండ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని రెండు సెంట్లు స్థలం ఇస్తానని ప్రభుత్వం ప్రకటించిందని ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు కరెంటు చార్జీలు పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు అధికారంలోకి రాక ముందు కూటమిప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు మహిళలకు నెలకు1500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని, విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో ఇస్తామన్న డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని మంచినీటి సమస్య పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం 24వ తేదీన మండల కార్యాలయం దగ్గర ధర్నాకార్యక్రమాన్ని చేపడు తున్నట్లు వారు తెలియజేశారు ఈకార్యక్రమంలోమంత్రాలయం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి జయరాజు మండల నాయకులు మారెప్ప సురేషు, ఇజ్రాయిల్, శ్రీనివాసులు ప్రాణేష్, లక్ష్మన్న, ఆంధ్రయ్య, అంజి,తదితరులుపాల్గొన్నారు.

## బకాయి పల్లి గ్రామంలో రైతు ఆత్మహత్య



**కాజీపేట పల్లె వెలుగు మార్చి 19** కాజీపేట మండలం కొత్తపల్లి పంచాయతీ బక్కాయ పల్లి గ్రామంలో రైతు ఆత్మహత్య... పురుగుల మందు తాగి పొలంలో ఆత్మహత్య చేసుకున్న రైతు రామచంద్ర రెడ్డి.. రామచంద్ర రెడ్డికి భార్య ముగ్గురు పిల్లలు.. ఆత్మహత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సింది..

## యన్.డి.ఏ కూటమి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**జమ్మలమడుగు పల్లె వెలుగు మార్చి 19**

యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన యస్సి,ఎస్టీ,బిసి మరియు చేనేతలకు రాయితీ విద్యుత్ అమలుచేయాలని జమ్మలమడుగు డివిజన్ ఏపి ట్రాన్సకో ఏడిఈ శ్రీ రాజ గోపాల్ గారికి వినతిపత్రం అందచేశారు అనంతరం యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ యన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన చేనేత కార్మికులకు మరమగ్గాలు ఉన్న వారికి 500 యూనిట్లు, చేనేత మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని కేబినెట్ మీటింగులో అమోదించడం మంచి శుభపరిణామమని అయితే దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడ్డట్లు కొంతమంది విద్యుత్ అధికారుల అవగాహనా లోపం వలన అర్హులైన నిరుపేద యస్సి,ఎస్టీ కులాల వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పేదల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ నాయకులు కారపాకుల రాజ శేఖర్, మేకల ఓబన్న, చెవిటీ బాలస్వామి,దాయది రవి, చౌడం సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు

## బైకులపై నుంచి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు.

**రుద్రవరం ప్రతినిధి మార్చి 19పల్లె వెలుగు** మండలంలోని రెండు చోట్ల జరిగిన ప్రమాదాల్లో బైకులపై నుంచి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు ఆళ్లగడ్డ మండలంఆర్ క ృషా?పురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి మోటార్ సైకిల్ పై ఆలమూరు గ్రామంలో ఉన్న బ్యాంకు దగ్గరకు వస్తు గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడడంతో ఆమెకు తలకు తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఆమెను రుద్రవరం 108 వాహనం సిబ్బంది ప్రథమ చికిత్స చేసి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు అన్నారు. అలాగే మండల కేంద్రం రుద్రవరం లోని పడమటి వీధికి చెందిన హుస్సేన్ వలి అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై కొండ మాయ పల్లె వైపు నుంచి వస్తూ ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ పైనుంచి క్రింద పడటంతో అతనికి కాలికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఓవర్ లోడ్ తో పొతే కఠినమైన చర్యలుతప్పవు: సిఐ కౌ లు ట్ల య్య, మాస్ వార్నింగ్



**గార్లదిన్నె (అనంతపురం జిల్లా )మార్చ్ 19 పల్లె వెలుగు** ఆటో లో పరిమితి మించి ఓవర్ లోడ్ తో ప్రయాణికులు తో ప్రయాణం చేసే ఆటో ల పై కఠిన చర్యలు తప్పవు సీఐ కౌలుట్లయ్య ఆటో డ్రైవర్ల ను హెచ్చరిక జరిచేసారు. గార్లదిన్న లో యస్ ఐ గౌస్ బాషా తో కలసి మంగళవారం రోడ్డు ప్రమాదా ల నివారణలో భాగంగా ఆటో డ్రైవర్ ల తో సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న వాళ్లు మాత్రమే ఆటోలు నడపాలని, ఆర్ సీ బుక్ లు ఆటోలు ఓవర్ లోడ్(అపరిమిత సంఖ) తో పో రాదని ఆటో డ్రైవర్ల కు ఆయన సూచించారు.

## తానా 24వ తెలుగు మహాసభలకు హాజరు కావాలంటూ మంత్రి సవితకు ఆహ్వానం



**అమరావతి చీఫ్ బ్యూరో నవంబర్ 19 పల్లె వెలుగు** అమెరికాలోని మెచిగన్ లో తానా ఆధ్వర్యంలో జరిగే తెలుగు మహా సభలకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవితను ఆహ్వానించారు. తానా సంస్థ ప్రతినిధులు బుధవారం అమరావతిలోని అసెంబ్లీలో మంత్రి సవితను కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఏడాది జులై మూడో తేదీ నుంచి అయిదు తేదీ వరకు మూడ్రోజుల పాటు పాటు తానా తెలుగు మహాసభలు జరగనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు, ఎమ్మెల్యే బాలక ృష?, చిరంజీవి సహా ఎందరో ప్రముఖులు హాజరుకానున్నట్లు మంత్రి సవితకు తానా ప్రతినిధులు తెలిపారు. మూడ్రోజుల పాటు జరిగే తానా తెలుగు మహా సభలకు హాజరుకావాలని వారు మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. తానా మహాసభలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

## చనిపోయిన తల్లి ఆత్మరూపంలో వస్తుందా..?

**మంత్రాలయం మార్చి19 పల్లె వెలుగు (ప్రతినిధి)** చనిపోయిన తల్లి ఆత్మ రూపంలో వస్తుందో లేదో తెలియదు కానీ. జీవితంలో ఒక్కో దశలో ఒక్కో వ్యక్తి ఆ తల్లి రూపంలో ఆదరిస్తారని మాత్రం తెలుసు. మా అమ్మ చాలా చిన్న వయసులోనే తల్లిని కోల్పోయారు.తరువాత కొన్నేళ్ళకి తండ్రిని సైతం కోల్పోయారు. కానీ అమ్మకి ఒక గట్టి నమ్మకం ఉండేదట ఎప్పుడూ "మా అమ్మ లేకపోయినా, తను తిరిగి రాకపోయినా ఎవరో ఒకర్ని తన రూపంలో పంపిస్తుంది అని. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఈ నమ్మకమే ఏమో నిజంగానే ఆమె జీవితంలో తల్లిలా ఆదరించి అక్కున చేర్చుకొన్న మనుషులని సందరానే సారంగా వచ్చేలా చేసింది. చదువు ఇక సాగదు అనుకొన్న రోజున ఆఖరు నిమిషంలో ఒక మిషనరీ మహిళ తన బిడ్డలా బాధ్యత తీసుకుని చదువు కొనసాగేలా చేసింది. ఆవిడ తిరిగి స్వదేశానికి వెళ్ళేంత వరకూ అమ్మని ఒక కూతురిలానే చూసుకొనేదట. చదువు పూర్తయ్యాక మామేనమామ గారింట్లో ఖాళీగా ఉంటున్న అప్పుడు ఆయన అత్తగారు, తల్లిలా ఇంటిపనీ వంటపనీ, ఇంటి నిర్వహణా అన్నీ నేర్పించి తనలో ఆత్మవిశ్వాసం నింపేలా ఎన్నో విషయాలను చెప్పేవారట. ఇప్పటికీ ఏదైనా కష్టమొస్తే ఆమె చెప్పిన మాటలనే గుర్తుచేసుకొంటూ ఉంటారు. తన పెళ్ళయ్యాక తొలిసారిగా పుట్టిన బిడ్డను కోల్పోయి అత్యంత దుఃఖదాయకమైన స్థితిలో ఉన్నప్పుడు స్వంత అమ్మ కంటే మిన్నగా అక్కున చేర్చుకొని, ఓదార్చిన అమ్మ తన ఇంటి యజమానురాలి రూపంలో దొరికింది. ఆమే మా అమ్మమ్మ. అసలు అమ్మమ్మ ఎలా ఉంటుందో మాఅమ్మకే లీలగా జ్ఞాపకం ఉందట, ఇక నాకైతే ఫోటోలో చూడడమే. కానీ ఈ అమ్మమ్మ మాత్రం నాకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి. ఆవిడ చూపించిన ప్రేమాభిమానాలు నిజంగా వెలకట్టలేనివి. అమ్మ భౌతికంగా కనిపించక పోయినా ఆమె ప్రేమ మాత్రం మనం జీవించినంత కాలం మనకు ఏదో ఒక రూపంలో అందుతూనే ఉంటుంది. అలాదొరకనప్పుడు మనమే తిరిగి ప్రపంచానికి ప్రేమనిపంచడంలో ఆమెను చూసు కోవచ్చు. ఏదైనా అనాథ ఆశ్రమానికి వెళ్లి అక్కడి చిన్నారులతో కాసేపు ప్రేమగా సమయం గడిపినపుడు, ఆనందం నిండిన వారి కళ్ళల్లో, నవ్వుల్లో అమ్మనే కాదు దేవుణి? కూడా దర్శించవచ్చు.

## ఆచార్యచాణక్య భారతావనిలో గొప్ప పండితుడు.



**మంత్రాలయం మార్చి19 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఆచార్య చాణక్య భారతదేశంలోని గొప్ప పండితులలో ఒకరు. ఆయన చెప్పిన సూత్రాలను పాటిస్తే.. అనేక సమస్యల నుంచి బయటపడవచ్చు. ఆచార్య చాణక్య ఒక నీతిలో తల్లిదండ్రులే పిల్లలకు శత్రువులు అవుతారని చెప్పారు. ఆచార్య చాణక్య ఎందుకు అలా అన్నారో తెలుసా? దీని వెనుక ఒక పెద్ద కారణమే ఉంది. ఆచార్య చాణక్య ఎలాంటి తల్లిదండ్రులు పిల్లలకు శత్రువులో చెప్పారో చూడండి. ఎవరైతే తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు చెప్పించరో, వారు పిల్లలకు శత్రువులు అవుతారు. అలాంటి పిల్లలు పండితుల మధ్యలో హంసల మధ్య కొంగలా ఉంటారు. పిల్లలకు చదువు చాలా అవసరం. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు చెప్పించ ప్రయత్నించాలని చాణక్యుడు అంటారు. ఎందుకంటే చదువు లేకపోతే పిల్లలకు ఆలోచించే శక్తి ఉండదు. వేరే పిల్లలతో సమానంగా ఉండలేరు. అందుకే పిల్లలకు చదువు చాలా ముఖ్యం. పిల్లలకు నైతిక విద్య నేర్పించాలి. తల్లిదండ్రులు మాత్రమే పిల్లలను మంచి వ్యక్తిగా, దేశానికి మంచి పౌరుడిగా తీర్చిదిద్దగలరు. పిల్లలు పెద్దయ్యాక తమ బాధ్యతలను తెలుసుకుని కుటుంబం కోసం, సమాజం కోసం, దేశం కోసం నిజాయితీగా పనిచేసేలా చూడాలి. అప్పుడే తల్లిదండ్రుల బాధ్యత పూర్తవుతుంది. పిల్లలను ప్రోత్సహించాలి పిల్లలను మంచి పనులు చేయడానికి ప్రోత్సహించే బాధ్యత కూడా తల్లిదండ్రులదే. పిల్లలు మంచి పని చేసినప్పుడు వారిని మెచ్చుకోవాలి. వేరే విధాలుగా కూడా వారిని ప్రోత్సహించాలి. అలా చేయడం వల్ల పిల్లలు ఆ మంచి పనులను జీవితంలోకి తీసుకుని సమాజంలో, కుటుంబంలో మంచి పేరు తెచ్చుకుంటారు.

# తిరుమల ప్రసాదంలో అపచారం.



**మంత్రాలయం మార్చి19పల్లె వెలుగు (ప్రతినిధి)** మొద్దుబారిపోయిన హిందువులకు బహుశ ఇంతకంటే పెద్దదెబ్బ సనాతన ధర్మంలో బతికుండగా తగలదేమో. కాబట్టి ఇకపై జరిగే ధార్మిక కల్లోలాలన్నీ మనకు మామూలు విషయాలై పోతాయి. మీడియాకు అదుతేమైన వార్తలు అయిపోతాయి. మనకు దేవుడు లోకువై పోయాడు. ఎంతగానంటే ఆయన పవిత్రతను కాపాడటం కంటే మనం నమ్మిన నాయకులను వెనకేసుకొచ్చేంత. ఆధారాలతో సహా ఒక వార్త భగ్గుమంది. దానిపై కనీసం నిరసన తెలపాల్సింది పోయి. రంధ్రా న్వేషణతో ఆతప్పును కప్పిపుచ్చడానికి పాలకుల కంటే ముందు ఈబానిసలే చొరవతీసుకున్నారు. ప్రసాదంలో జీడిపప్పుని వెతుక్కుంటూ కూర్చునే వాళ్ళకు భక్తి, ముక్తి లతో పనిలేదు. ముంచుకొస్తున్న ముప్పుని తలకెక్కించు కునేంత యోచనా ఉండదు. నాకు నాకోరిక ముఖ్యం. డబ్బు పెట్టి కొనుక్కుని కులాసాగా వెళ్ళొచ్చే నాదర్శనం ముఖ్యం. పరిమితికి మించి పైరవీలతో తెచ్చేసుకునే లడ్డూ ప్రసాదాలు ముఖ్యం. అవన్నీ ఊరంతా పంచేసిపుణ్యం.మూటగట్టేసుకున్నాననే తృప్తి ముఖ్యం. మరి మంటగలిసి పోతున్న పవిత్రను కాపాడాల్సింది ఎవరు? పంతం పట్టినట్టు పదేపదే ఆకొండపై, కోనేటి రాయుడిపై అవాకులు చవాకులు ప్రేలే వారిని నిలదీసేది ఎవరు? నిన్ను అవిశ్వాసి అని పిలుస్తూ నువ్వు విశ్వసించే స్వామి దగ్గర ఉద్యోగం, అధికారం, అజమాయిషి పేరుతో తిష్ట వేసిన పరాన్న జీవులను ప్రశ్నించేది ఎవరు?నువ్వు నమ్మే సనాతన అంతానికి బాహాటంగా దుష్కర్మలు చేస్తున్న వాళ్ళకి ఎదురు తిరిగేదెవరు? ఆపని నాది కాదు. అలాంటివన్నీ వేరెవరో చేయాలి.! మనం మాత్రం లెక్కలేసుకుని మరీ ఆయన కొండనెక్కాలి. చాంతాడంత కోరికల చిట్టా ఆయన ముందు పెట్టెయ్యాలి. వాటన్నిటినీ ఆయన వరసపెట్టి తీర్చెయ్యాలి. అడిగిన వన్నీ ఇచ్చేయాలి. లేకపోతే నువ్వునాకెమిచ్చావ్? అనే ఒక ప్రశ్నతో ఆయన్ని నిందించాలి.. అదును చూసుకుని ఎవడైనా మనకు ప్రలోభ మంత్రం వేస్తే మతం మారిపోవాలి. హైందవ క్షేత్రాలు ప్రస్తుతం ఉన్న రాజకీయ నిరుద్యోగులకు పునరావాసాలు. ప్రభుత్వాల ఉచిత వాగ్దానాల గుంతలు పూడ్చుకునే ఆదాయ వనరులు. పవిత్రతకు జెల్లకొట్టి పైరవీలతో బతికే వాళ్లకు జేబులు నింపే యంత్రాలు. ఇవన్నీ దాటుకుని వచ్చాక భక్తి పేరుతో నడిచే పర్యాటక కేంద్రాలు. సూక్ష్మంగా గొర్రెల గుంపు తరతరాలుగా తోడేళ్ళను కాపలాగా పెట్టుకుంటుంది. కళ్ళు తెరవక పోతే చివరి గొర్రె మెడ తెగే వరకూ పరిణామాలు, ఫలితాలు ఇలాగే ఉంటాయి. గుర్తు పెట్టుకోండి%ా%ఇలాంటి పాపాల మూటల్లో వాటా ఆ పనులు చేసేవాళ్ళకే కాదు. వారి చర్యలను సమర్ధించే వాళ్ళకు కూడా. దిక్కుమాలిన చావుచావాల్సి వచ్చినపుడు ఇలాంటివి మననం చేసుకోండి. ఓం నమో వేంకటేశాయ.

# టంగటూరు శ్రీమూల పెద్దమ్మ కు బైరెడ్డి పూజలు



**-కలంకారి ఆర్ట్స్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె. శివ ప్రసాద్ రెడ్డిని ఘనంగా సత్కరించిన బైరెడ్డి**

**బనగానపల్లె. మార్చి 19 . పల్లె వెలుగు )** బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ మూలపెద్దమ్మ దేవరకు వచ్చి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం టంగుటూరు గ్రామంలో గ్రామ పెద్దలు కాశిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టంగుటూరు గ్రామం వచ్చి శ్రీ మూల పెద్దమ్మను దర్శించుకున్నారు. అనంతరం కళాంకారి ఆర్ట్ కళాకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాశిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి ఉచిత శిక్షణ కేంద్రాన్ని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి, వివిధ కళాకృతులను పరిశీలించి, అనంతరం ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ విజిబుబుల్ రంగులతో స్వచ్ఛమైన కాటన్ క్లాత్ పై చేతితో భారత, భాగవత, రామాయణం కథలు, ప్రకృతి రమణీయ దృశ్యాలు, జంతువులు, పక్షుల అందమైన చిత్రాలు గీయడం శివ ప్రసాద్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అని, రాష్ట్రపతి అవార్డులు మూడు,, ఇలా 12 జాతీయ అవార్డులు



ఆయన సొంతం అని బైరెడ్డి కలంకారి ఆర్ట్స్ కళాకారుడు శివ ప్రసాద్ రెడ్డి ని కొనియాడారు. టంగుటూరు లోనే గ్రామీణ విద్యార్థులు 30 మంది కి కళంకారి ఆర్ట్స్ పై ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయం అని బైరెడ్డి అన్నారు. హైదరాబాద్ కేంద్రం గా కలంకారి ఆర్ట్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కు శివ ప్రసాద్ రెడ్డి కి పూర్తి సహకారం తాను ఇస్తానని, మీలాంటి వారిని ప్రోత్సహించిన కలంకారి ఆర్ట్స్ ను భవిష్యత్ తరాలకు అందిద్దామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కవిత్వాల రచనల్లో సరిలేరు ఆమెకెవ్వరూ..




**తెలంగాణ సాహిత్య అవార్డులన్నీ ఆమెకే సొంతం.. కంఠం విప్పితే కవిత్వాల కనకవర్షం ఆమెకే సాధ్యం.. పి.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ సుధారాణి కృష్ణంరాజు**

**హైదరాబాద్ మార్చి 19 పల్లె వెలుగు :** స్త్రీ లేకపోతే జననం లేదు.. స్త్రీ లేకపోతే గమనం లేదు.. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు.. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు.. అని కవిత్వాలలో వరి?ంచగలమే కానీ ప్రస్తుత యదార్ధ సమాజంలో మహిళలు వంటింటికే పరిమితమైన నేపథ్యంలో ఒక్కొక్కరుగా తమ స్వేచ్ఛాజీవితానికి అడుగులు వేసే విధంగా ఒక్కో మెట్టు పైకి ఎక్కుతూ వంటగది నుండి నేటి సమాజంలో తమలో ఉన్న ప్రతిభను కనబరుచుకునే దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో తనలోని అనర్గళంగా కవిత్వాలను చకచకా చెప్పగల.. రచించగల ప్రతిభను పదిమందికి కనపరుస్తూ సమాజంలో తనకంటూ ఒక ముద్రను వేసుకొని నేటి సమాజంలో శభాష్ కవయిత్రి అనిపించుకుంటుంది ఓ మహిళా కవయిత్రి సుధారాణి కృష్ణ?ంరాజు.. ఎందరో మహిళలకు ఆదర్శం ఆమె యొక్క ఆత్మస్థైర్యం.. మహిళలు తమలో ఉన్న నైపుణ్యాన్ని పదిమందిలో ప్రదర్శించి పురుషుల కంటే తామేమి తీసిపోము అన్న విధంగా సమానత్వంకు మించి ఒక అడుగు ముందుంటున్నారనే ఉంటూ పి.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ గా రాణిస్తూ సుధారాణి కృష్ణ?ంరాజు సాధించిన విజయాలలో ఒక్కొక్కటిగా చెప్పుకోవాలంటే శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉమెన్ ఆఫ్ ది ఇయర్ 2021 అవార్డు..నందమూరి తారకరామారావు శత జయంతి మహోత్సవాలలో తన స్టేజ్ ఫరామెన్స్ తో ప్రజలందరి దృష్టిని తన వైపు మళ్ళించుకున్న సంఘటనలెన్నెన్నో.. ఘన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం స్మృతి వనంలో మధుర సున్నర గీతాల స్వరగీత సంగీత కార్యక్రమం లో తన గానం కంఠంతో అందరినీ ముద్దులను చేసి మైమరిపించిపోయేలా తన కవిత్వ రచనలతో వినసొంపు గానంతో కోవెల గొంతును సైతం



మరిచే తీయని గానంతో ప్రజలందరి యొక్క మన్ననలు మరియు ప్రేమాభిమానాలను పొందిన కవయిత్రి, రచయిత్రి సుధారాణి కృష్ణ?ంరాజు గురించి ఎన్ని చెప్పుకున్నా అతిశయోక్తి లేదని చెప్పుకోవచ్చు ఆమె యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క సాధారణ మహిళలలో పుంజుకుని తమలోని ప్రతిభను సమాజము లోని అందరికీ తెలిసే విధంగా మహిళలందరికీ ఒక స్ఫూర్తిదాయకంగా ఆదర్శంగా నిలుస్తుంది కవయిత్రి రచయిత్రి సుధారాణి కృష్ణ?ంరాజు. ఆమెకు పలువురు రచయిత్రులు మరియు కవయిత్రులు ఆమెయొక్క ప్రతిభను చూసి ప్రశంసల వర్షం కురిపిస్తున్న.. మున్ముందు ఇటువంటి సన్మానాలు మరెన్నో దక్కాలని మహిళాసంఘాలు ఆమెను మెచ్చుకుంటున్నారు.

# పరిశ్రమల్లో ప్రమాదాలు తలెత్తకుండా భద్రతా ప్రమాణాలు పాటించండి

**-మాక్ డ్రిల్ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులందరూ పాల్గొనండి**

**-జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**నంద్యాల (ప్రతినిధి. మార్చి 19 . పల్లె వెలుగు )**:పరిశ్రమల్లో ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్ పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి జి.బాలరాజు, ఎస్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులు అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జీఎం ను ఆదేశించారు. పరిశ్రమల్లో ఏదైనా చిన్న లోపాల వల్ల ఆన్ సైట్ లో ఏర్పడిన ప్రమాదాన్ని అక్కడే నివారించి ఆఫ్ సైట్ లోకి ప్రమాదం వ్యాపించకుండా తప్పనిసరి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కూడా ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుండి ఏ విధంగా బయట పడే అంశాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అగ్నిమాపక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎలాంటి పరిశ్రమలు ఉన్నాయి, ఏ విధమైన రసాయనాలు తయారు చేస్తారనే అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జెసి సూచించారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు అతో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేమని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఏకైక మార్గమని జాయింట్ కలెక్టర్ సూచించారు.పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రమాద నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని మార్చి 4వ తేదిన నేషనల్ సేఫ్టీ డే లో భాగంగా మార్చి 10వ తేది వరకు నేషనల్ సెక్యూరిటీ వీక్ వారోత్సవాలు నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించడం



జరిగిందన్నారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం భోపాల్ గ్యాస్ ప్రమాదం ఏ విధంగా జరిగింది, పరిశ్రమల యాజమాన్యాలు పాటించని నియమ నిబంధనలు ఏంటి ? అధికారులు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యల ఉన్న వీడియో ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న భారీ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలను పరిశ్రమల యాజమాన్యాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



## చౌడేశ్వరీదేవికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**బనగానపల్లె. మార్చి 19 . పల్లె వెలుగు )**: బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.బుధవారం నందవరం చేరుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి శ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయం ఈ ఓ గాండ్ల కామేశ్వరీ,, ఆలయ చైర్మన్ పాణ్యం వెంకట కుమార్ రెడ్డి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి కుంకుమార్చన, అర్చన తదితర విశేష పూజలు చేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదం అందించి శాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఇంచార్జ్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు ఉప్పరి అజయ్, గణపం పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు విద్యార్థి బస్సు సమయానికి నడపాలి అని ఆర్టీసీ సీఐ మల్లికార్జున గారికి వినతి పత్రం అందచేయడం జరిగింది.



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ప్రతినిధి:** ఈరోజు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మేకడోణ, బల్లేకల్, పెద్ద తుంబలం గ్రామ విద్యార్థులకు విద్యార్థి బస్సు సమయానికి నడపాలని ఆర్టీసీ సీఐ మల్లికార్జున గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు ఉమాకాంత్, చిరు, నవీన్ మాట్లాడుతూ విద్యార్థి బస్సు సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు తీరని ఇబ్బంది పడుతున్నారు విద్యార్థుల సమయానికి పాఠశాలకి కళాశాలకి సమయానికి వెళ్లలేకపోతున్నారు కావున పేద విద్యార్థుల దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల బస్ సమయానికి నడపాలని డిమాండ్ చేశారు

## గుండె పోటుతో సొసైటి మాజీ డైరెక్టర్ మృతి.



**బేతంచెర్ల మార్చి 19 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండల పరిధిలోని యంబాయి గ్రామానికి చెందిన శ్రీ మద్దులేటి స్వామిపాలక మండలి మాజీ ధర్మకర్త, సొసైటీ మాజీ డైరెక్టర్. బెలుం కృష?రెడ్డి (వయసు 48 సం.లు) గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైఎస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష?,ఆర్.కొత్త పల్లె ఎంపీటీసీ కె.మునీశ్వర రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ, యంబాయి సర్పంచ్ యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి,బేతంచెర్ల టౌన్ వైఎస్ఆర్సీపీ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైఎస్ఆర్సీపీ నాయకులు చిన్న ఎద్దులన్న, తిరుమలేశ్, పవన్,మంగలి మద్దయ్య,మధు, మౌలాలి. మరియు యంబాయి గ్రామ వైసిపి నాయకులు మృతి చెందిన బెలు%కీ% కృష?రెడ్డి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిసానుభూతి తెలియజేశారు.

## శ్రీ శ్రీ కొండ గంగమ్మ దేవత దేవస్థానము బండలాగుడు పోటీలు న్యూ క్యాటగిరి విభాగం

**పెండ్లిమర్రి మండలం పల్లె వెలుగు మార్చి 19** కడప జిల్లా పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామం సమీపాన వెలసిన శ్రీ శ్రీ కొండ గంగమ్మ దేవత తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలు ఈనెల 30వ తేదీన బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు మొదటి బహుమతి రూ. లక్ష రూపాయలు రెండవ బహుమతి రు 80000 రూపాయలు మూడవ బహుమతి రు 60వేల రూపాయలు నాలుగవ బహుమతి రు 50వేల రూపాయలు ఆరవ బహుమతి రూ 30000 వేల రూపాయలు ఏడవ బహుమతి రు 20000 రూపాయలు ఎనిమిదవ బహుమతి రు పదివేల రూపాయలు తొమ్మిదవ బహుమతి రు 5000 రూపాయలు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు కమిటీ పెద్దలు నంది మండలం గ్రామ ప్రజలు నిర్వాహ హక్కులు



# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షించుకుందాం

## -పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 19 . పల్లె వెలుగు ):** నంద్యాల పట్టణంలో పి డి ఎస్ యు జాతీయ కార్యవర్గం పిలుపులో భాగం గా కామ్రేడ్ .భగత్ సింగ్ ,రాజ్‌గురు సుఖ్‌దేవ్ ల 94 వ వర్ధంతి సభలు పోస్టర్లు బుధవారం అవిష్కరణ చేయడం జరిగింది . ఈ సందర్బంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు యువతకు సూర్తీ ప్రదాతలు అయిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94 వ వర్ధంతి సభలు, సదస్సులు, కాగడల ప్రదర్శనలు ,కొవ్వొత్తుల ర్యాలీ లూ వినుత్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. మార్చి 23న దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్కులు నూనూగిమీసాల వీరులు పుగబాంబులతో బ్రిటిష్ పార్లమెంట్ ని భయపెట్టిన ధీరులు, ఊరికయ్యను ముద్దాడిన వీరులు అయిన భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవుల 94 వ వర్ధంతి మీ పురస్కరించుకొని జిల్లా లో పలు చోట్ల వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిపూని సభలు,నాటికలు, ర్యాలీ లు వంటివి నిర్వహిస్తున్నామని యువత ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలనిపిలుపునిస్తున్నామన్నారు.దేశం కోసం చిన్న వయస్సులోనే దేశభక్తిని గుండెనిండా నింపుకొని రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి న ధీరులు అన్నారు. వీరి త్యాగాలను నేటి యువత గుర్తించి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాల సూర్తీతో కడప ఉక్కుని,విశాఖ వుక్కు ఫ్యాక్టరీని,ఆంధ్ర ప్రదేశ్ ని కాపాడుకుంటమని అందరికి అందుబాటులో విద్య - ఉపాధి- వైద్యం కోసం పోరాడతామనీ విద్యా ప్రైవేటీకరణ ,కార్పోరేటీకరణ కాశాయికరణకు ,అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమనలకు వ్యతిరేకం గా పోరాడాలన్నారు. సామాజిక అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వవిశ్వవిద్యాలయాలు ఉండాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో సామాజిక అవసరాలు విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవను అందిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల అభివృద్ధికి, పరిశోధనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, విశ్వవిద్యాలయాల్లో సరైన విద్యా బోధన జరగాలంటే టీచర్ల నియామకాలు జరపాలని తెలిపారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ%శీ% పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నదని ఈ నిర?యాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారతదేశం ఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ యూనివర్సిటీలను విద్యార్థులే కాపాడుకోవాలని అందుకు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు .ఉన్నత విద్యారంగాన్ని మరింత వ్యాపారమయంగా మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రైవేట్ యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు యూజీసీ విచ్చలవిడి అనుమతిలిస్తుందని మరోపక్క పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలోపి డి ఎస్ యు జిల్లా నాయకులు కిరణ్, బాలాజీ,హరి, వంశీ, వినయ్,జీలని,బాలకృష?,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామసభ, రెవెన్యూ సదస్సులో నమోదైన భూ సమస్యలకు స్వతర పరిష్కారం

## జిల్లా జాయింట్ కలెక్టర్ బి. మౌర్య .



**ఆదోని ప్రతినిధి పల్లె వెలుగు :మార్చి :-19** జిల్లాలో రీ సర్వే గ్రామ సభ, రెవెన్యూ సదస్సులలో నమోదైన భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య తెలిపారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , జిల్లా కార్యాలయం అధికారులు, ఎమ్మిగనూరు మరియు ఆదోని తహశీల్దార్లతో కలిసి రీ సర్వే జరిగిన గ్రామాలలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు.ఈ సందర్బంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రీ సర్వే జరిగిన గ్రామాలలో అధికంగా వచ్చిన ఫిర్యాదులకు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా రైతుల పట్టా భూములు ఇనాం భూములుగా నమోదవడం వల్ల ఎదురైన సమస్యలను క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు మండలం కడివెల్ల, కిందనతి, ఆదోని మండలంలో కుప్పగల్, దనపురం, నారాయణపురం గ్రామాలలో 303 మంది రైతుల భూ సమస్యలను పరిష్కరించడం జరిగినదని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని తహశీల్దార్ శివరాముడు, ఎమ్మిగనూరు తహశీల్దార్ శేష ఫణి, జిల్లా కార్యాలయం అధికారులు వేణు గోపాల్ శర్మ, వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు,




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 19** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని కెవిపిఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. తిమ్మన్న. చిన్నప్పలు, రాజా రమేష్. చర్మ కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుమాల ఆంథోని. సుమాల రాజు మాట్లాడుతూ. డప్పు కళాకారుల పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని ఇతర కళాకారులకు ఇచ్చేలా డప్పు కళాకారులకు కూడా 7000 పెన్షన్ ఇవ్వాలని పెన్షన్ వయసును 45 సంవత్సరాలు తగ్గించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ నగరంలోనే ధర్నా చౌక లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్బంలో రాష్ట్రవ్యాప్తంగా డప్పు కళాకారులు పోరాడి సాధించుకున్న న్యాయమైన పెన్షన్ను అన్యాయంగా అనేక కొర్రీలు విధించి సర్వేల పేరుతో సతమత పెట్టే తీసేసే ప్రయత్నాన్ని మానుకోవాలని పెన్షన్ పెంచమని డప్పు కళాకారులు కోరుతున్న కోరికలు న్యాయమైన వనివారు అన్నారు శాస్త్రీయ కలలకు ఇచ్చే గౌరవాన్ని, సాంప్రదాయ కలలకు ప్రభుత్వాలు ఇవ్వడం లేదన్నారు . భారత సమాజంలోనే అత్యంత పురాతన కలగా ఉన్న డబ్బును విస్వరించిన పాలకుల దిమ్మతిరిగేలా పోరాడి డప్పు గుర్తింపును పెన్షన్ను సాధించుకున్న చరిత్ర ఉన్న కళాకారులుగా డప్పు కళాకారుల సమస్యల పరిష్కారం కోసం మీరు సాగించే పోరాటానికి అన్ని రకాల కళాకారులు మీకు సంఘీభావంగా నిలుస్తాయని కెవిపిఎస్ నాయకులు అన్నారు వివిధ రకాల కలలకు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వం డప్పు కళాకారులకు ఎలాంటి రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు డప్పు కళాకారుల సమస్యలు అసెంబ్లీలో చర్చించాలని ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేస్తున్నటువంటి నాయకులను అనవసరంగా అడ్డగించి బూతులు మాట్లాడుతూ నాయకత్వాన్ని జిల్లాల నుండి వచ్చినటువంటి డబ్బు కళాకారులను భయపెట్టేలా నిర్బంధంగా ఈడ్చుకుంటూ లాకెల్లడం సరైంది కాదని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం డబ్బు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని వారు తెలియజేశారు కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు. రాముడు. ఆనందు. నల్లన్న.బాబు పూజారి. రంగస్వామి. నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అటవీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ



**చిత్తూరు జిల్లా బ్యూరో,పల్లె వెలుగు మార్చి 19 :** కుప్పం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న అటవీ సిబ్బందికి చిత్తూరు డిఎస్ఓ భరణి యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. జంతువుల ట్రాక్టర్స్, చెక్ పోస్ట్ సిబ్బంది, అటవీ శాఖ డ్రైవర్లకు యూనిఫాం, అగ్ని నిరోధక పరికరాలను పంపిణీ చేశారు. అటవీ శాఖ సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయశంకర్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తో ఆరోగ్యం పదిలం





## -రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

## - మండల వ్యవసాయ అధికారి కే మహేష్

**కొత్తపల్లి: పల్లె వెలుగు** ప్రకృతి వ్యవసాయం తోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ అన్నారు బుధవారం మండలంలోని కొక్కెరంచ, కొత్త మాడుగుల మరియు దుద్యాల గ్రామాల నందు పొలంపిస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పంటలో అధిక దిగుబడి కొరకు తీసుకోవలసిన సస్యారక్షణ చర్యలను గురించి తెలియజేశారు. సొంత పొలం ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు గ్రామ రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవాలని , ఆ విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధారంగానే వ్యవసాయ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్,పంటనష్ట పరిహారాలు,పంట భీమాలు, వ్యవసాయ రుణాలు వ్యవసాయ పనిముట్లు అందుతాయని తెలిపారు. రైతులు పంట మార్పిడి పద్ధతులు అవలంబించాలని సూచించడం జరిగింది.రైతులు వేసవికాలం నందు లోతు దుక్కులు చేసుకోవడం వల్ల పడిన వర్షం నీటిని భూమిలోకి ఇంకెలా చేసుకోవాలని, భూమిలో నిద్రావస్తలో ఉన్న కీటకాలు ఎండవేడిమికి నశిస్తాయిని అన్నారు పొలంలో పంటలేని సమయంలో మట్టి పరీక్షలు చేయించుకొని, రాబోయే పంటకు సరైన మోతాదులో ఎరువులు వాడుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శేషు, ఎం పి ఈ ఓ పల్లవి,గ్రామ నాయకులు మరియు రైతుల పాల్గొన్నారు.

# కట్టడి కాని కర్ణాటక బుడ్డీలు..... అధికారులు నిర్లక్ష్యం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 19** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం గోనెగండ్ల కరా?టక మద్యం “బుడ్డీలు” విచ్చలవిడిగా అమ్మకం జరుగుతున్నాయి. నూతన ప్రభుత్వం 100 రూపాయలకు క్వార్టర్ బాటిల్ తెచ్చినా కరా?టక బుడ్డిల జోరు తగ్గడం లేదు. ఎమ్మిగనూరు పట్టణంలో 100 రూపాయల మద్యం బాటిళ్లు ముందస్తుగానే పల్లెల్లో ఉన్న బెల్టు షాపులకు సరఫరా అవుతున్నాయని పట్టణంలో 100 రూపాయల మద్యం దొరకడం లేదని తెలుస్తోంది. దీంతో కరా?టక బుడ్డీలు అమ్మకం జరుగుతోంది. ఇంతే కాకుండా 100 మద్యం కన్నా కరా?టక బుడ్డీల సరుకు బాగుంటుందని మద్యం వినియోగదారులు చెబుతున్నారు. పెళ్లిళ్లు దేవరల సందరాలేలో బహిరంగంగానే పంచిపెడుతున్నారు. కరా?టక బుడ్డీల వ్యాపారం ఒక 100 మంది తో మాఫియాగా ఎదిగింది. రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల మధ్యలో కరా?టక బుడ్డీ లు కలగట్ల రోడ్డు లోని లేదర్ సొసైటి గోడౌన్ల వెనుకకు ఆటో, బొలెరో లో చేరుకుంటాయి. అక్కడి నుండి అమ్మకందార్లు మోటార్ సైకిళ్ళ పై తీసుకు వెళుతున్నారు. ఇదంతా పోలీసులకు తెలియందేమికాదు. ఈ బుడ్డీలలో డూప్లికేట్ బుడ్డీలు కూడా వస్తున్నాయి. ఇందిరానగర్ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద, సోమేశ్వర టాకీస్ పెద్ద బావి, సొగనూరు రోడ్డు, గూడూరు బైపాస్, సోమప్ప నగర్, వెంకటాపురం, లక్ష్మి పేట ప్రాంతాలలో విచ్చలవిడిగా రాత్రంతా మద్యం లభిస్తుంది. శివ సర్కిల్, పెద్దబావి సోగనూరు రోడ్డు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవిస్తూవున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కరా?టక నుండి వస్తున్న మద్యం బుడ్డీలు డూప్లికేట్ వస్తున్నాయని వాటితో ప్రజలకు ప్రమాదం జరగవచ్చు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణం ఈ విషయంపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అక్రమ మద్యం వ్యాపారంపై నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న పోలీస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. వారు తెలిపారు

# విద్యార్థిని అభినందించిన జిల్లా సహాయక కలెక్టర్



**అనంతపురం మార్చ 19 పల్లె వెలుగు** స్త్రీ సంక్షేమం, మహిళా రక్షణ కొరకు అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న నిర్వహించిన కార్యక్రమాలు అదుతేంగా ఉన్నాయని,ఓ మహిళ పేరుకుంది. ఈ నేపథ్యంలో మహిళల గురించి కరాటే, ఫెన్సింగ్ స్టూడెంట్ ‘లిఖిత ‘ ఒక కవిత రాసింది. అందులో జిల్లా సహాయక కలెక్టర్ ‘వినూత్న ‘ ఫోటోను ప్రేమ్ కట్టించారు. ఆ ఫోటోను చూసిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ విద్యార్థిని ‘లికిత ‘ను కొనియాడారు.

# స్పందనలో ఇచ్చిన అర్జీలకు స్పందించని రెవెన్యూ అధికారులు.

## -డోన్ ఆర్ డి ఓ నరసింహులు కు విన్నవించుకున్న ప్రజలు.



**బేతంచెర్ల మార్చి 19 పల్లె వెలుగు .** బేతంచెర్ల మండల తహసిల్దార్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న, ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో, ప్రజలు ఇచ్చిన అర్జీలకు స్థానిక రెవెన్యూ అధికారుల స్పందన కరువైందని రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పి.రూబెన్ అన్నారు. గతంలో 27.1.2025 తేదీనాడు స్మశాన వాటిక సర్వే చేసిన సమస్యను పరిష్కరించాలని బేతంచెర్ల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో స్మశానానికి సంబంధించిన పెద్దలు తహశిల్దార్ ప్రకాష్ బాబుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అయితే,రెండు నెలలు గడుస్తున్నా,తహసిల్దార్ ను అడిగితే ఆర్ ఐ కి ఇచ్చామన్నారు ,ఆర్ ఐ నీ వీఆర్వో కు ఫైల్ అప్ప చెప్పామని అన్నారు .తీరా ఈరోజు వీఆర్వో విజయలక్ష్మిని కలిసి మాట్లాడితే ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా వ్యంగంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని,క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. అనంతరం బేతంచెర్ల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డిఓ నరసింహులును కలిసి,అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తెలియజేయడం జరిగింది. మీరైనా స్పందించి మా సమస్యకు పరిష్కారం చేయవలసిందిగా వారు కోరారు. స్పందించిన ఆర్డిఓ నరసింహులు మీ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి, తాసిల్దార్ ప్రకాష్ బాబుకు సమస్యకు పరిష్కారం సాధ్యమైనంత త్వరలో చేపట్టాలని ఆర్డిఓ చెప్పారు. ఇప్పటికైనా తహసిల్దార్ కార్యాలయానికి,వారి సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలకు, సంబంధిత అధికారులు సరైన సమాధానం ఇచ్చి,ప్రజల మన్ననలు పొందే విధంగా స్పందించాలని, ఇలాగే నిర్లక్ష్య ధోరణితో ప్రజలతో వ్యవహరిస్తే ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి వస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎరుషలేము ప్రార్థన మందిరం(చర్చి) దైవ సేవకులు కె. కుమార్, సంఘ పెద్దలు టి.జకరయ్య, జి.వేణుగోపాల్, రూబెన్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జె న్ టి యు లో పూర్తి అయినా యోగ థెరఫీ




**అనంతపురం మార్చ్ 19 పల్లె వెలుగు** అనంతపురం (జె న్ టి యు ) మైదానంలో ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన పతాంజలి ఫ్రీ ఇంటిగ్రేటెడ్ యోగా యోగా తెరఫీ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్బంలో రిజిస్ట్రార్ ఎస్ కృష?య్య మాట్లాడుతూ... ప్రముఖ యోగ గురువు ‘రీత్ దేవ్ ‘ నేర్పిన యోగా సాధన ప్రతి మనిషి మనసును, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో జరిగే ఎఐకెఎంఎస్ జాతీయ 3వ మహాసభలు జయప్రదం చేయండి

### ఎం.సత్యన్న ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 19** అఖిలభారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జాతీయ 3వ, మహాసభలు 2025 మార్చి 21,22,23 తేదీల్లో మహారాష్ట్ర నాందేడ్ లో జరగబోతున్నాయి. ఈ సభలను వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, హాజరై జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న పిలుపు నిచ్చారు. బుధవారంనాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజం ఎలాన్ మస్క్ కు సేవ చేస్తున్నట్లు మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు దాసోహం చేస్తుందని విమర్శించారు. 2020 సంవత్సరంలో మూడు నల్ల చట్టాలను వ్యవసాయ రంగంలో తీసుకొచ్చి కార్పొరేట్ల కి అప్పగించడానికి ప్రయత్నిస్తే లక్షలాది మంది రైతాంగం ఢిల్లీని చుట్టుముట్టి 16 నెలలపాటు ఉద్యమించి 750 మంది రైతులు అమరులైనారు అన్నారు. మహోన్నత పోరాటం ఫలితంగా మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకుంది అన్నారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత డిజిటల్ అగ్రిమిషన్, నూతన అగ్రికల్చర్ విధానాల పేరుతో దొడ్డిదారిన వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తున్నారన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 2.51 శాతం మాత్రమే కేటాయించారని రైతాంగ సబ్సిడీలకు కోత విధించారని అన్నారు రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలలు గడిచినా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చే 20 వేలు ఇవ్వకుండా రైతాంగాన్ని కౌలు రైతులను మోసం చేస్తున్నారు. సోమనాథ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, నక్సబరి, శ్రీకాకుళం గోదావరిలో, ప్రతిఘటన పోరాటాల సూర్తీతో దున్నేవానికి భూమికై పోరాడాలని అన్నారు. సీలింగ్, బంజరు, మిగులు భూములు, ఫారెస్ట్ భూములను దళితులకు ఆదివాసీలకు, ప్రజానీకానికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుబాలరాజు,బాబు,ఏఐకెఎంఎస్ నాయకులు రాజన్న,బొజ్జప్ప, దేవరం, వెంకటేష్, విజయ్,ఆనంద్,జైపాల్,దావీదు,దస్తగిరి తది తరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరిచాలాలి :లింగమయ్య



**అనంతపురం మార్చ్ 19 పల్లె వెలుగు** కల్లుగీత కార్మికులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని “ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల కార్య నిర్వాహక అధ్యక్షులు లింగమయ్య” పేర్కొన్నారు. అనంతపురంలోని ఎక్సైజ్ అధికారులను కల్లుగీత కార్మికులు బుధవారం మధ్యాహ్నం కలిశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధి అవకాశాలను కల్పించాలని, గీత మొక్కలను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: మార్చి 19, 2025. వెనుకబడిన తరగతుల వర్గాల నుండి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన బిసి-ఎ, బిసి-బి, బిసి- డి, బిసి-ఇ మరియు ఈడబ్ల్యూఎస్ వర్గాల వారికి స్వయం ఉపాధి పథకాలు, జనరిక్ ఫార్మసీలు, ఎంఎస్ఎంఇ యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దారిద్య్రరేఖకు దిగువనున్న అర్హులైన లబ్ధిదారులు %ఫ్షజూం://బజూశీఎఎఎ.ఖజూఙటంం.ఱఅ% ద్వారా ఆన్లైన్లో మార్చి 22వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బిసి-ఎ, బిసి-బి, బిసి-డి, బిసి-ఇ %ు% ఇడబ్ల్యూఎస్ వర్గాలు ఆర్యవైశ్య, రెడ్డి, కమ్మ, బ్రాహ్మిన్, ఇడబ్ల్యూఎస్ వర్గాల వారికి కూడా స్వయం ఉపాధి. జనరిక్ ఫార్మసీల కొరకు బి-ఫార్మసీ లేక డి-ఫార్మసీ చదువుకున్న నిరుద్యోగ యువతీయువకులకు, స్వయం ఉపాధి పథకాలను మేదర, కుమ్మరి శాలివాహన వారికి వ్ృత్తి పరమగా బుట్టల అల్లకము, కుండల తయారీ చేసుకొనుచున్న వారి నిమిత్తము పథకములు క్రింద నిర్దేశించిన లక్ష్యముల మేరకు బ్యాంకులోను మరియు ప్రభుత్వ సబ్సిడీతో ఆర్థిక సహాయము మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్వయం ఉపాధి పథకము నందు ఆర్థిక సహాయము చేయుటకు 3 స్లాబులుగా విభజించడం జరిగిందన్నారు. యూనిట్ కాస్ట్ రూ.2.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.75,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడును. ఏ యూనిట్ విలువ రూ.2.00 లక్షలు నుండి రు.3.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రు.1,25,000/-లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడును. ఏ యూనిట్ కాస్ట్ రు.3.00 లక్షలు నుండి రూ.5.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.2,00,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడును. ఏ జనరిక్ ఫార్మసీలు మంజూరుకు యూనిట్ కాస్ట్ రు.8.00 లక్షలుకు గాను సబ్సిడీ రు.4.00 లక్షలు మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడునని తెలియజేయడమైనది. వెనుకబడిన తరగతులకు చెందిన మేదర, కుమ్మరి శాలివాహన కులస్తులు 3 నుండి 5 గురు సభ్యులు గ్రూపుగా ఏర్పడి వృత్తిపరముగా బుట్టల అల్లకము, కుండల తయారీకి యూనిట్ కాస్టు రు.3.00 లక్షలుకు గాను సబ్సిడీ రు.1.50 లక్షలు, మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు 21 సం.లు నుండి 60 సం.లు మధ్య వయస్సు కలిగి వారు రైస్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్, జనరిక్ ఫార్మసీ కొరకు బి ఫార్మసీ లేక డి ఫార్మసీ సర్టిఫికెట్ కలిగినవారు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులు రేషన్ కార్డు, రైస్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజు ఫోటో, మొబైల్ ఫోను, మీ-సేవా లేక గ్రామ సచివాలయము ద్వారా తీసుకోబడిన కుల ధ్రువపత్రము, విద్యార్హతలు, పథకము మంజూరుకు కావలసిన అనుభవం వగైరా సర్టిఫికెట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటరు లేక మీ సేవా లేక గ్రామ సచివాలయములో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాపు సామాజిక వర్గములోని కాపు, తెలగ బలిజ, ఒంటరి సామాజిక వర్గముల వారికి స్వయం ఉపాధి మరియు గ్రూపుగా ఎంఎస్ఎంఇ పథకముల క్రింద ఆర్థిక సహాయము చేయడం జరుగుతుందని, స్వయం ఉపాధి పథకము నందు ఆర్థిక సహాయము చేయుటకు సబ్సిడీని మూడు స్లాబులుగా విభజించడం జరిగిందన్నారు. యూనిట్ కాస్టు రూ.2.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడి లేదా రూ.1,00,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడును. యూనిట్



కాస్టు రూ.2.00 లక్షలు నుండి రూ.3.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.1,50,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడును. యూనిట్ కాస్టు రూ.3.00 లక్షలు నుండి రూ.5.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50% శాతము సబ్సిడీ లేదా రూ.2,50,000/- లు మించకుండా మరియు మిగిలిన సొమ్ము బ్యాంకు వారి ఎలిజిబుముగా ఆర్థిక సహాయము అందించబడును. ఎంఎస్ఎంఇ (సూక్ష్మ, మధ్య ఎంటర్ప్రైజెస్) యూనిట్లు ఏర్పాటుకు మొత్తం రూ.25 లక్షలుకు గాను రూ.10 బ్యాంకు లోను, రూ.10 లక్షలు సబ్సిడీ, లబ్ధిదారుని కంట్రిబ్యూషన్ రూ.5 లక్షలుగా ఉంటుందన్నారు. స్వయం ఉపాధి పథకము నందు ఆర్థిక సహాయము చేయుటకు లబ్ధిదారులు 21 సం.లు నుండి 50 సం.లు మధ్య వయస్సు వారై ఉండాలన్నారు. రైస్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి. ఎం.ఎస్.ఎం.ఇ పథకం నందు ఆర్థిక సహాయం చేయుటకు గ్రూపు 3 నుండి 5 మంది లబ్ధిదారులు ఉండాలని, లబ్ధిదారుల వార్షిక ఆదాయము రు.8.00 లక్షలు లోపు ఉండాలన్నారు.

## ముఖ్యమంత్రి ఆదేశంతో సదరం క్యాంపు



చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 19 : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని కుప్పం ప్రభుత్వాసుపత్రిలో ఈనెల 21, 22వ తేదీల్లో ప్రత్యేక సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సదరం క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కుప్పం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈనెల 21న కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం, శాంతిపురం మండలం, రామకుప్పం మండలాల్లో సదరం క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈనెల 22న కుప్పం అర్బన్ రూరల్ మండలాలకు సదరం క్యాంపు ఉంటుందన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ , ఎస్సై





పాములపాడు మార్చి 19 పల్లె వెలుగు :- పాములపాడులోని, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్ కేంద్రాలను మండల తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎస్సై- కే.సురేష్ బాబు లు పరిశీలించారు. ఈ సందర్భంగా పాములపాడు మండల తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎస్ఐ- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు, విద్యార్థుల ఆరోగ్య సమస్యల కొరకు హెల్త్ సిబ్బందిని నియమించడం మొత్తానికి ప్రశాంతంగా పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లా పరిషత్ హై స్కూల్ లో- 200 మంది విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ లో -230 మంది విద్యార్థులు రాస్తున్నారన్నారు. ఈ పరీక్షలు మార్చి-17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు సమయం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12: 30 వరకు ఉంటుందన్నారు. ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి-17వ తేదీ మొదటి (లాంగ్వేజ్) తెలుగు పరీక్ష జరిగిందని, ఈరోజు(19వ తేదీ) (సెకండ్ లాంగ్వేజ్) హిందీ పరీక్ష జరిగిందని, 21వ తేదీ ఇంగ్లీష్, 24వ తేదీ మ్యాథమెటిక్స్, 26వ తేదీ ఫిజిక్స్, 28వ తేదీ బయాలజీ, 31వ తేదీన సోషల్ పరీక్షతో ముగిస్తాయన్నారు. విద్యార్థులందరూ కూడా నిశబ్దంగా, ప్రశాంత వాతావరణంలో పరీక్ష టైమింగ్ పూర్తిగా వినియోగించుకొని, మొదట గుర్తు ఉన్న క్వశ్చన్ లకు ఆన్సర్లు రాయాలని, తర్వాత గుర్తులేని క్వశ్చన్ లు గుర్తు చేసుకుని నిదానంగా రాయాలన్నారు. ఈ పరీక్షలు ప్రతి ఒక్క విద్యార్థికి పైకి ఎదగడానికి తొలిమెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ కానిస్టేబుల్ రామేశ్వరయ్య, కృష్ణారెడ్డి, కానిస్టేబులు టావేశ్వర్, రసూల్, మహిళ కానిస్టేబుల్లు ఎగ్జామినేషన్ చీఫ్ లు, ఇన్విజిలేటర్లు, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి వచ్చి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులతో జెసి టి రాహుల్ కుమార్ రెడ్డి సమీక్ష



భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 19 పల్లె వెలుగు రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి అయిన గ్రామాలలోని రైతులకు 9(2) నోటీసులను అందచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రీ సర్వే, ఆర్ ఓ ఆర్, ఇనాం ఎస్టేట్, ల్యాండ్ గ్రౌండింగ్, వెబ్ ల్యాండ్ ఇష్యూ, తదితర అంశాల పురోగతిపై జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దారులు, మండల సర్వేలుతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిన 13 గ్రామాలలో రైతులకు 9-(2) నోటీసులను అందజేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క రైతుకు తన భూమికి సంబంధించి నోటీసులు అందలేదని ఫిర్యాదులు రాకూడదని అన్నారు. ఇంకా గ్రౌండ్ ట్రూతింగ్ పనులు జరుగుచున్న ఏడు గ్రామాలలోనూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సర్వేలు మరియు వీఆర్వోలు గ్రామపంచాయతీలో పి4 సర్వే మార్చి 18 నాటికల్లా ముగిసినందున ఇంకను పూర్తికాని త్వరితగతిన గ్రామపంచాయతీల సిబ్బందిని సమన్వయం చేసుకుని రీ సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే గ్రామ సభలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా పరిష్కారం కాని 188 దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు. జీవో



నెంబర్ 30, డి.29.1.2025 ప్రకారం 2019కి ముందు అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల నివాసగృహముల ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ ఓ ఆర్, పిటిటి కేసులకు సంబంధించి ఇబ్బందులను తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు డేటా ను ఆన్లైన్ చేయాలని అన్నారు. ఇళ్ల స్థలాలు పున పరిశీలనలో ఎంతమంది అర్హులు, అనర్హులను గుర్తించాలో పూర్తిస్థాయి సమాచారమును రెండు రోజుల్లో అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, కలెక్టరేట్ ల్యాండ్ సూపరెంట్ సి హెచ్ రవికుమార్, డిటిలు ఎం.సన్యాసిరావు, జీవన రాణి, ఇడిఎమ్ ఎం.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



అనంతపురం (అర్బన్ ) మార్చ్ 19 పల్లె వెలుగు అనంతపురంలో ని నగర్ పరిధిలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తు విధానాన్ని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.

## అత్యంత వైభవంగా పెద్దమ్మతల్లి జాతర అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



బనగానపల్లె మార్చి 19 పల్లె వెలుగు బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో పాల్గుణ మాసంలో ప్రతి ఏటా నిర్వహించే పెద్దమ్మతల్లి జాతర, మంగళ, బుధవారాల్లో అత్యంత వైభవంగా జరిగింది . గ్రామం నడిబొడ్డున చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన పందిరిలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని కూర్చోబెట్టి భక్తులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కులాలకతీతంగా అన్ని కుటుంబాల వారు తప్పెట్లు,డప్పులమోతల మధ్య మేళతాళాలతో బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వచ్చి మొక్కుబడులు చెల్లించి అమ్మవారిని దర్శించుకుని శ్రీ పెద్దమ్మ తల్లి కృపకు పాత్రులు అయ్యారు. బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, వైసిపి ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు కాటసాని రామిరెడ్డి తిరుపాలెడ్డి గ్రామానికి చేరుకొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ఎల్లమ్మ లింగమయ్య స్వాముల పూజోత్సవం.



బేతంచెర్ల మార్చి 19 పల్లె వెలుగు బేతంచెర్ల మండలంలోని గూటు పల్లె గ్రామంలో ఎల్లమ్మ లింగమయ్య స్వాములకు41 రోజుల పూజోత్సవాలను పురస్కరించుకొని, గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలకు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డిని, బేతంచెర్ల నగర పంచాయతి చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిని ఆహ్వానించారు.పూజా కార్యక్రమంలో ఎంపిపి చైర్మన్ గూటుపల్లె సర్పంచ్ శ్రీరాములు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి బి. సీతారామచంద్రుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, గూటు పల్లె గ్రామ సర్పంచ్ శ్రీరాములు వైస్ ఎంపీపీ రంగ స్వామి బలపాలపల్లె వైసిపి నాయకులు చిన్న ఎద్దులన్న మరియు వైసిపి ముఖ్య నాయకులు ఈ 41 రోజుల పూజా ఉత్సవాలలో పాల్గొన్నారు.గూటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి నారా లోకేష్



దెందులూరు చీఫ్ బ్యూరో మార్చి 19 పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా దెందులూరు నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పెదపాడు మండలం అప్పన్న వీడులోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మంత్రి నారా లోకేష్, మంత్రికొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఓ ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సహ పలువురు కోటమి నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి , 19 : పల్లె వెలుగు కృష్ణా? జిల్లా పర్యటనలో భాగంగా హనుమాన్ జంక్షన్ లోని అభయాంజనేయస్వామి ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రినారా లోకేష్ ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం పూల బుకే ని అందించి మర్యాపూర్వకంగా కలిశారు.

## సునీతా విలియమ్స్ భూమి మీదకు చేరుకోవడం పై హర్షం వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమి మీదకు చేరుకోవడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు..ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన ఒక ప్రకటన ద్వారా వెల్కమ్ టు ఎర్త్ అంటూ సునీతా కు స్వాగతం తెలిపారు.. గతేడాది జూన్ 5వ తేదీన వారం రోజుల పరిశోధనల కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ అక్కడే చిక్కుకున్నారన్నారు.. ఆమె రాక కోసం దేశ ప్రజలందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారని, ఆమె సొంత రాష్ట్రమైన గుజరాత్ లో అయితే యజ్ఞం, పూజలు నిర్వహించారన్నారు.. 9 నెలల తరువాత సునీత తిరిగి భూమి పై కి చేరుకోవడంతో యావత్తు దేశ ప్రజలందరూ సంతోష పడుతున్నారని ఎం.పి తెలిపారు..

## రెండవ రోజు పది పరీక్షలు ప్రశాంతం

కొత్తపల్లి:( పల్లె వెలుగు పదవ తరగతి పరీక్షల్లో రెండవ రోజు బుధవారం జరిగిన హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. కొత్తపల్లి, గోకవరం పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. కొత్తపల్లి సెంటర్లో 171 మందికి 168 మంది విద్యార్థులు హాజరు కాగా 3 గైహాజరయ్యారని పరీక్షనిర్వాహణాధికారి వెంకటరమణ ఆచారి తెలిపారు. అదేవిధంగా గోకవరం పరీక్షా కేంద్రంలో 86 మంది గాను 79 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 7 మంది విద్యార్థులు గైహాజరు అయ్యారని పరీక్షా నిర్వహణాధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. కొత్తపల్లి పరీక్ష కేంద్రాన్ని డోన్ డిప్యూటీ డీఈఓ వెంకటరామిరెడ్డి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు.

## త్రా త్ర సిద్ధాంత క్యాలెండరు ఆవిష్కరించిన,శ్రీమతి వన్నూరు



గుత్తి (అనంతపురం జిల్లా) మార్చ్ 19 పల్లె వెలుగు గుత్తిలోని మున్సిపల్ చైర్మన్ వన్నూరు బి స్వగృహంలో బుధవారం ఆవిష్కరించారు. ప్రబోధానంద సేవా సమితి సభ్యులు, మునిసిపల్ చైర్ పర్సన్ వన్నూరు బీ మాట్లాడుతూ,త్రైత సిద్ధాంత క్యాలెండర్లలో అన్ని ఆధ్యాత్మిక విషయాలతో పాటు, శ్రీకృష్ణ?నికి సంబంధించిన పొందుపరిచారని, తెలియజేశారు.

# మాలల స్మశాన వాటికను భూకబ్జా దారుల నుంచి కాపాడండీ

## -టీడీపీ నాయకులు, అధికారులు కుమ్మకై భూములను ఆక్రమిస్తే ఒప్పుకోం
## -బరేషన్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోర్ కమిటీ సభ్యులు, మాల మహానాడు జాతీయ కార్యదర్శి సాగరాజు మునెయ్య



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మాలల స్మశాన వాటికను భూకబ్జాదారుల బారి నుంచి కాపాడాలని, టీడీపీ నాయకులు, అధికారులు కుమ్మకై దళితుల భూములను ఆక్రమిస్తే సహించమని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోర్ కమిటీ సభ్యులు, మాల మహానాడు జాతీయ కార్యదర్శి సాగరాజు మునెయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని ముసలిమడుగు గ్రామ శివారుల్లోని స్మశానవాటిక వద్ద మాల కులస్థులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ముసలమడుగు గ్రామంలో సర్వేనెంబర్ 679 /ఐ/1 లో ఉన్న ఐదు ఎకరముల ప్రభుత్వ స్మశాన భూమిని దశాబ్దాల కాలము నుండి మాల సామాజిక వర్గానికి చెందిన వారు అనుభవిస్తున్నారన్నారు. ఈ స్మశాన వాటిక స్థలాన్ని సుమారు 2 ఎకరాల భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారికి రెవెన్యూ సిబ్బంది సహకరిస్తున్నారని. ఆరోపించారు. గ్రామానికి చెందిన తెలుగు పెద్ద కురుమన్న. తెలుగు చిన్న కురుమన్నలు మాలల స్మశాన వాటికను ఆక్రమించుకొని రెండు ఎకరాల భూమిని ఆన్లైన్ చేసుకొనేందుకు సిద్ధాంగా ఉన్నారని ఇందుకు రెవెన్యూ సిబ్బంది ఆ భూమిని ఆక్రమణ దారులకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. భూ ఆక్రమన దారులకు ఒత్తాసు పలుకుతూ రెవెన్యూ సిబ్బంది మాల సామాజిక వర్గానికి నోటీసులు పంపడం బాధకరమన్నారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేసేందుకు తహసీల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో బు ముసలమడుగు గ్రామంలో గ్రామ సభను నిర్వహించి, మొక్కుబడిగా సభకు హాజరై స్మశాన వాటికకు సంబంధించిన ముసలమడుగు మాల సామాజిక వర్గానికి చెందిన ప్రజల వాదనలను వినకుండా వినతి పత్రాలను స్వీకరించకుండా గ్రామ సభ నుండి వెళ్లిపోవడం బాధకరమన్నారు. ఏదిఏమైనప్పటికి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు. రాయలసీమ అధ్యక్షులు నలమల అబ్రహం, సమతా సైనిక్ దల్ జిల్లా ఉపధ్యాక్షుడు సగినేల సురేష్ జగదీష్ మాలమహనాడు నాయకులు సుబ్బన్న, రవికుమార్, మల్లికార్జున, ముసలిమడుగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ చేసి రైతులకు మేలు చెయ్యాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి




**ఏలూరు, చీప్ బ్యూరో మార్చి , 19 :పల్లె వెలుగు** గత వ్యవసాయ సీజన్లో రైతుల నుండి ధాన్యం కొనుగోలులో డిసిఎంఎస్ అత్యుత్తమ పనితీరుని కనపరిచిందని రాబోయే రబీ లో కూడా అదే స్ఫూర్తితో ధాన్యం సేకరణ చేసి రైతులకు మేలు చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సర్వజన సభ స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జేసీ అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్లలో పటిష్టమైన ప్రణాళికతో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఎంతో సహకరిస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలుపై సిబ్బంది మరింత శిక్షణ అందించాలన్నారు. 2024-25 ఆర్ధిక సంవత్సరానికి సంబందించిన రాబడి, వ్యయాలను, 2025-26 ఆర్ధిక సంవత్సరానికి సంబందించిన బడ్జెట్ ప్రతిపాదనలను కూడా సభలో ఆమోదించారు. ఈ సందరరేగా సభ్యులు మాట్లాడుతూ డిసిఎంఎస్ లో ఏర్పాటుచేసిన జెనరిక్ మందులు షాపును డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించాలని, సూపర్ బజార్ లో నిత్యావసర సరుకుల రేట్లను కూడా పునఃసమీక్షించాలని కోరారు. జిల్లా సహకార అధికారి ఏ . శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని, సమాజాభివ ృద్ధిలో సహకార వ్యవస్థ పాత్రను ప్రజలలోనికి తీసుకువెళ్లి సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు నెలవారీ కార్యక్రమాలతో ప్రణాలిక రూపొందించామన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 7వ తేదీన వరల్డ్ హెల్త్ డే సందరరేగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. డిసిసిబి సీఈఓ సింహాచలం,డిసిఎంఎస్ రిజిస్ట్రార్, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, సహకార శాఖ పర్సన్ ఇంచార్జ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీప్ బ్యూరో మార్చి 19పల్లె వెలుగు**

నిత్యవసర సరుకులు పంపిణీలో అవకతవకులు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల అధికారులు, ఎండియు, రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, గ్యాస్ డీలర్ల ప్రతినిధులతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సమావేశమై నిత్యవసర సరుకులు పంపిణీ, దీపం-2 గ్యాస్ సిలిండర్ల సరఫరాపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన, ఖచ్చితమైన కొలతలతో నిత్యవసర సరుకులు పంపిణీ జరగాలనే ధ్యేయంతో పంపిణీపై ప్రత్యేక ద ృష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగా ఐవిఆర్ఎస్ ద్వారా అమరావతి నుండి నిత్యవసర సరుకులు పంపిణీ పై ప్రజలు వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను సమీకరిస్తుందని, అలాగే దీపం పథకం గ్యాస్ సిలిండర్ల సరఫరా పై కూడా అభిప్రాయాలను తెలుసుకుంటుందన్నారు. జిల్లాలో నిత్యవసర సరుకులు పంపిణీ పై ప్రజల నుండి సేకరించిన సర్వే ప్రకారం కొంత అసంత ృప్తి ఉన్నట్లు తేలిందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు డీలర్లు, ఎండియు ఆపరేటర్లు వినియోగదారుల నుండి అదనపు రుసుము వసూలు చేసిన, కొలతలలో తేడా చేసిన శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డీలర్ షాపులు, ఎండియు వాహనదారులు ఏ తేదీన సరుకులు అందజేస్తారో కార్డుదారులకు ముందుగా సమాచారాన్ని తెలిపాలని అన్నారు. జిల్లాలో కొంతమంది అదనపు రుసుము వసూలు చేస్తున్నట్టు తన ద ృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై విచారణ చేసి వాస్తవం అయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి వద్ద నిత్యవసర సరుకులు అందించాలని సూచించారు. పేదలకు అందిస్తున్న పథకాలను సక్రమంగా అందజేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలని కోరారు.

ఈ సమావేశంలో డిఎస్ఓ ఎన్.సరోజ, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, జిల్లాలోని సివిల్ సప్లైస్ డిటిలు, సిఎస్ ఆర్ఐలు, రేషన్ డీలర్ల, ఎండియుల ప్రెసిడెంట్, సెక్రటరీలు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువజన ప్రజా సంఘాల పై బెదిరింపులకు పాల్పడుతున్న వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హరినారాయణను వెంటనే అరెస్ట్ చేయాలి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 19** స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని గీతాశ్రమం నందు బాడుగ బిల్డింగ్ లో నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ గౌరీశంకర్లను వెంటనే అరెస్ట్ చేయాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాల పట్ల కుల సంఘాల పట్ల దౌర్జన్యం ధోరణిలో వ్యవహరించడం తగదని ప్రొద్దుటూరు తాసిల్దార్ గారికి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ యొక్క గుర్తింపు విషయము అతను సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు 99 సంవత్సరాలకు పొందిన అగ్రిమెంటు విషయం సంబంధించి అటానమస్ గురించి న్యాక్ గురించి అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తే అధికారులు ఎంక్వయిరీ కు వస్తే విద్యార్థి యువజన ప్రజా సంఘాల పట్ల ఫీలింగ్ ప్రదర్శిస్తూ అనేక ఆరోపణలు చేయడము డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ జిల్లా ఎస్పీ గారికి తప్పుడు ఫిర్యాదులు చేస్తామని సోషల్ మీడియా వేదికగా అనేకమందికి అతని అటానమస్ కాలేజీ యొక్క లెటర్ ప్యాడ్ లో విద్యార్థి సంఘాల యొక్క పర్సనల్ విషయాలను షేర్ చేయడం విద్యార్థి సంఘాలను భయభ్రాంతులకు గురి చేయడము జరుగుతా ఉంది అనేక అవినీతి కార్యక్రమాలు చేస్తూ ఏ అధికార పార్టీ ఉంటే ఆ అధికార పార్టీలో ఉంటూ కనీస ఫ్యాకల్టీ గాని సదుపాయాలు కూడా సరైన రీతిలో లేవు యూనివర్సిటీని యుజిసి వారిని ప్రభుత్వాలను తప్పుదారి పట్టిస్తూ తప్పుడు దారిలో అటానమస్ న్యాక్ గుర్తింపు పొందిన ఈ వ్యక్తి సంఘాలను చులకన స్వభావంతో రాష్ట్ర నాయకులను చులకన బావ స్వభావంతో మాట్లాడడం తప్పుడు మార్గంలో అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేయడం హరినారాయణకు సాటి హరినారాయణ వెంటనే అరెస్ట్ చేసి నకిలీ డాక్యుమెంట్లు స ృష్టించిన కేసును బయటికి తీయాలని అక్కడ ఈవో గారిని విద్యార్థి సంఘాలుగా అడుగుతే 2027 జులై వరకు మాత్రమే అతనికి పర్మిషన్ ఉందని అతనికి ఎటువంటి అటానమస్ అర్హతలు లేవని ఇది పూర్తిగా నామ ఎరుకలయ్య ఆశ్రమ ఆస్తులనని హరి నారాయణ కు స్వతంత్ర ఆస్తి కాదని దీనికి అటానమస్ అర్హతలు లేవని విద్యార్థి యువజన ప్రజాసంఘాలుగా ప్రభుత్వానికి తెలియజేశారు స్థానిక మైదుకూరు రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం తెలియజేశారు తక్షణమే హరి నారాయణ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించాలని అనేక అక్రమాలకు పాల్పడిన ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని విద్యార్థుల ను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ అధికారులే నడపాలని విద్యార్థి యువజన సంఘాలుగా జిల్లా అధికారులను కోరుతున్నాము ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు గడ్డం నరసింహులు, జగన్,జయరాజ్, జగదీష్,ప్రతాపరెడ్డి, బయన్న,ఓబులేసు, దాసు తదితరులు పాల్గొన్నారు

# నేను సైతం రైతుల పక్షాన పోరాటానికి సిద్ధం

## టిడిపి వినాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

**దొర్నిపాడు మార్చి 19 పల్లె వెలుగు** రైతుల కొరకు రైతు క్షేమం కొరకు పోరాటాలు చేసే కుటుంబం మాది అని తెలుగుదేశం పార్టీ ఆళ్లగడ్డ యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి అన్నారు, బుధవారం రైతులకు అందాల్సిన సాగునీరు కొరకు దొర్నిపాడు 24 లాక్ నుండి రైతుల పక్షాన నిలబడి 16వ లాక్కు వరకు రైతులతో కలిసి కెసి కాలువ వెంట కాలువబాట పట్టమన్నారు రైతులు సాగుచేసిన పంటలకు సాగు నీరు లేక వేసిన పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండలేక రైతుల పక్షాన అధికారులతోమాట్లాడడం, గళం విప్పడం నేరమా అని ప్రశ్నించారు రైతులకు అవసరమైన సాగునీటి కొరకు రాష్ట్ర మంత్రులు అధికారులు క ృషి చేస్తే సాగునీరు అంది సాగు చేసిన పంటలు చేతికొస్తాయన్నారు ,చివరి ఆయకట్లో సాగు చేసిన పంట పొలాలకు నీరు వచ్చేవరకు నా పోరాటం ఆగదు అన్నారు ,తన వెంట పార్టీలకతీతంగా రైతు సోదరులు డిసి ప్రెసిడెంట్లు సాగునీటి సంఘం సర్పంచులు అధికారులు ఉన్నారన్నారు, ప్రధాన కాలువైన కేసీ కాలువ వెంట పంటలు సాగుచేసిన ప్రతి రైతుతో మాట్లాడి అందరికీ న్యాయం జరిగేలా చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పాల్గొన్నారు




# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పల్లె వెలుగు ....** -స్వఛమైన ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందు కూడా ఓటర్ల జాబితా స్వచ్చీకరణ, క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి ఎన్నికల అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆమేరకు ఇకపై ప్రతి నెల గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకొని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి ద ృష్టికి వచ్చిన ఎన్నికల అంశాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కలెక్టర్ కోరారు..ఎక్కడైనా బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ఉంటే వాటన్నింటిని కూడా భర్తీ చేస్తామని, అలాగే ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను రాజకీయ పార్టీల తరఫున తప్పనిసరిగా నియమించి ఆ జాబితాను %జు=ా;ాజు=ా% లకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు... బి ఎల్ ఏ లు ఫామ్ 6, 7 ,8 , 6- ఏ లను పరిశీలించుకుని, వాటిపై అవగాహన పెంచుకోవాలని, కొత్తగా ఓటర్లను నమోదు చేయించడం, పర్మనెంట్ గా మైగ్రేట్ అయిన వారి ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను తీసివేయించడం వంటి అంశాలపై ద ృష్టి పెట్టే విధంగా వారికి వారికి సూచనలు ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీలను కోరారు. ఎన్నికల సమయంలో ఫారం 7 లను తీసుకురావడం కంటే ఇప్పటినుండే ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాను స్వచ్చీకరణ చేస్తే బాగుంటుందని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.ట్రాన్స్ జెండర్ ల ఓటర్ల సంఖ్య చాలా తక్కువగా ఉందని, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ వద్ద ఉన్న ట్రాన్స్ జెండర్ ల లిస్టుతో సరిపోల్చుకొని, ఓటర్ లిస్ట్ లో లేని వారిని చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, టిడిపి పార్టీ తరపున ఎల్ వి ప్రసాద్, వైయస్సార్ సిపి పార్టీ తరపున ఎస్వీ మోహన్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ తరపున అరుణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ తరపున సాయి ప్రదీప్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, జనసేన పార్టీ తరపున సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 8వ ఆర్థిక గణనకు జిల్లాస్థాయి కమిటి..

## ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు, చీప్ బ్యూరో మార్చి,19: పల్లె వెలుగు** వచ్చే నెల నుండి దేశవ్యాప్తంగా 8వ ఆర్ధిక గణన నిర్వహించనున్న నేపధ్యంలో ఆర్ధిక గణనను సులభతరం చేయడానికి జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటుచేస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా, మెంబర్ కన్వీనర్ గా జిల్లా ఎకనామిక్స్ మరియు స్టాటిటిక్స్ ఆఫీసర్(సిపివో) వ్యవహరిస్తారు. జిల్లా ఎస్పీ, జిల్లాలోని అందరు మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పరిశ్రమల అధికారి, డిఐపిఆర్ఓ, ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిపివో, కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనరు, ఎన్ఎస్ఎస్ఓ ప్రతినిధి, జిల్లాస్థాయి ఐటి నిపుణులు, సభ్యులుగా ఉంటారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆర్ధిక గణనను సులభతరంగా కొనసాగించేందుకు జిల్లాస్థాయి కమిటీ పర్యవేక్షిస్తుంది

# సంగమేశ్వరున్ని చూసేందుకు వెల్లి., మ ృత్యుఒడిలోకి యువకుడు.

## -ప్రమాదవశాత్తు క ృష్ణానదిలో మునిగి యువకుడు మ ృతి
## -స్నానానికి వెల్లి అనంత లోకాలకు యువకుడు







**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని సప్తనది సంగమేశ్వరాలయం క ృషా?జలాల నుంచి పూర్తిగా బయట పడుతుంది.! దీంతో సంగమేశ్వరానికి సందర్శకుల తాకిడి ఎక్కువైంది. అదే క్రమంలో సంగమేశ్వరున్ని చూసేందుకు వచ్చి ఓ యువకుడు మ ృత్యు ఒడిలోకి వెల్లిన ఘటన బుధవారం ప్రాచీన సంగమేశ్వర ఆలయ సమీపంలో క ృషా?నదిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే జూపాడుబంగ్లా మండలం మండ్లెం గ్రామానికి చెందిన పోతురాజు మద్దిలేటి, బాలవతమ్మల పెద్దకుమారుడు పోతురాజు సందీప్ కుమార్ బాబు (23) ఇతను డిగ్రీ పూర్తిచేసుకొని సుమారు 3 ఏళ్ళుగా తిరుపతిలోని ఐఎఫిఫ్టీ కంపెనీలో మార్కెటింగ్ పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల క్రిందట సందీప్ కుమార్ బాబు తన తండ్రి మద్దిలేటికి ఆరోగ్యం బాగలేకపోవడంతో తిరుపతి నుంచి చూసేందుకు వచ్చాడు. అయితే బుధవారం తంగెడంచ గ్రామానికి చెందిన తన ఇంటర్మీడియట్ స్నేహితుడు అయిన నిరం శివకుమార్తో కలిసి ఏపీ 33 ఎండబ్ల్యూ 4849 బైకుపై ఇంట్లో చెప్పి సంగమేశ్వరం వెల్లి చూసివస్తామని చెప్పి వచ్చారు. సంగమేశ్వరం వచ్చాక బురదలో ప్రాచీన సంగమేశ్వరం ఆలయాన్ని చేరుకున్నారు. అక్కడ క ృషా?నదిలో స్నానం చేసేందు దిగాడు. అయితే క ృషా?నదిలో ఒండ్రు బురద ఎక్కువగా ఉండడంతో సందీపకుమార్ జారి నదిలోకి జారిపోయాడు. తనతో పాటు వచ్చిన స్నేహితుడు శివకుమార్ గట్టిగా కేకలు వేయడంతో ఆలయంవద్ద శుభ్రం చేస్తున్న వారు వచ్చి క ృషా?నదిలో గల్లంతయిన సందీపన్ను బయటికి తీశారు. అయితే బురద ఎక్కువగా ఉండడంతో అందులో ఇరుక్కుపోయి ఊపిరి అడక మరణించాడు. విషయం తెలుసుకున్న కొత్తపల్లి ఎస్ఐ ఎం.కేశవ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమదానికి గల వివరాలను సేకరిస్తున్నారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మ ృతుడి బాబాయి అయిన పోతురాజు బుజ్జిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ కేశవ వెల్లడించాడు.



# అంధకారంలో ఐదు గ్రామాలు

## నిర్లక్ష్య ధోరణిలో విద్యుత్ అధికారులు..





**ఉదయగిరి మార్చి 19 పల్లె వెలుగు :** వింజమూరు మండలం నందికుంట ఫీడర్ కు సంబంధించిన విద్యుత్కు అంతరాయం జాగిర్ వనం దగ్గర ఓ లేఔట్ లో విద్యుత్ స్తంభాల నుండి కొట్టిన ట్రిప్పర్ నిన్న రాత్రి రెండు గంటల సమయంలో ఘటన ఇప్పటివరకు పునరుద్ధరించని విద్య శాఖ అధికారులు చుట్టుపక్కల ఐదు గ్రామాల్లో విద్యుత్ లేక చంటి బిడ్డలు వృద్ధులు ఉక్కపోతతో అల్లాడుతున్న వైనం తాగుటకు వాడుకున్నటుకు నీరుడలేక అవస్థలు పడుతున్న ప్రజలు ఎన్నిసార్లు సంప్రదించినను నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది

## పరీక్షా కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండండి.

### ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.



**మహానంది, మార్చి 19 పల్లె వెలుగు:-** పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి పోలీస్ సిబ్బందికి సూచించారు.బుధవారం మహానంది మండలంలోని తిమ్మాపురం,గాజులపల్లె గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి, విద్యార్థులు మినహా ఇతరులను అనుమతించ కూడదని,బహిరంగంగా ఎవరు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి,విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని,పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్, పాల్గొన్నారు.



## భూమా జగద్విఖ్యాత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏజిపి



**సిరివెళ్ల పల్లె వెలుగు** ఆళ్లగడ్డ సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన న్యాయవాది బాలగురెడ్డి బుధవారం టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. అనంతరం భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కూడా ఏజీపీగా నియమితుడైన కమతం బాలగు రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ శివప్రసాద్, రమణయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.. సిపిఎం.

**మహానంది, మార్చి 19 పల్లె వెలుగు –** మహానంది దేవస్థానంలో నాగనంది వసతి గృహాలు కూల్చే సమయంలో మృతి చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి .రమేష్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.రామచంద్రుడు,పిఐ మహానంది మండల కార్యదర్శి సామేలు కోరారు.బుధవారం బాధిత కుటుంబాలను పరిమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహానంది దేవస్థానంలో మంగళవారం నాగనంది సదనం గృహాలు కూల్చి వేస్తున్న సమయంలో, పై కప్పు కూలి మృతిచెందిన రాముడుకు భార్య మరియు ఇద్దరు ఆడ పిల్లలు, వెంకటేశ్వర్లు ముగ్గురు కుమారులు ఉన్నారని, వీరిద్దరూ చనిపోవడంతో వీరి కుటుంబాలు జీవనం సాగించలేక వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ, కాంట్రాక్టర్లు మృతి చెందిన కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి దేవస్థానంలో ఉపాధి కల్పించాలని,వారి పోషణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వి. బాల వెంకట్,పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ఆర్జెసి చంద్రశేఖర్ ఆజాద్



**మహానంది మార్చి 19పల్లె వెలుగు–** మహానంది పుణ్యక్షేత్రం సమీపంలోని నాగనంది సదనం వసతి గదులు కూల్చివేత ఘటనలో ఇద్దరు కూలీలు మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆర్జెసి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు.బుధవారం నాగనంది సదనంలో కూల్చుతున్న పనులను పరిశీలించారు.అనంతరం దేవస్థానంలోని ఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి దేవస్థానం తరపున లక్ష రూపాయలు,కాంట్రాక్ట్ తరఫున లక్ష,రెండు లక్షలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి,ఏఈఓ మధు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు భూసేకరణ అనంత పురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం అర్బన్ మార్చి 19 పల్లె వెలుగు** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు మూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ లోని ఇలా స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం వద్ద ఉన్న భూమి, సెంట్రల్ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగును ఆయన పరిశీలించారు. 24 గంటల లోపు స్థల పరిశీలన చేయాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సర్వే ఏ డి, య ర్ ఓ ల ను ఆదేశాలు జరిచేశారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం : డేగల శంకర్ కార్యదర్శి




**ములుగు జిల్లా న్యూస్: మార్చి 19 పల్లె వెలుగు** గోవిందరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బస్టాండ్ ప్రాంగణంలో , జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశానుసారం చలివేంద్రాన్ని ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి డేగల శంకర్. చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల, ప్రయాణికులు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఎండాకాలం పూర్తయ్యే వరకు , పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో , నిరంతరం, ప్రయాణికులకు మంచినీళ్లు , అందుబాటులో ఉంచుతామని, , ప్రయాణికులు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, చలివేంద్రం చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తెలిపారు , ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, అశోక్, శివ, అలెగ్జాండర్, నెమలి నరసయ్య, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి.

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు.




**కేసముద్రం, మార్చి 19 పల్లె వెలుగు:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికులకు రూ.10 వేల వేతనం అందజేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామని చెప్పి సంవత్సర కాలం దాటినా ఇప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల రూపాయల వేతనం ఇవ్వాలని, వంట సామాగ్రి అందించాలని, వంటగ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, వంటగదులు లేని పాఠశాలల్లో వంటగదులు నిర్మించాలని, పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యాదమ్మ, తీగల స్వాతి పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం మార్చి 19 పల్లె వెలుగు** లోక కల్యాణం కోసం దేవస్థానం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## నాటు సారా తయారీ చట్టరీత్యా నేరం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామసభ

### నాటు సారా అమ్ముతున్న ఐదుగురి పై బైండ్ ఓవర్

**బనగానపల్లె మార్చి 19 పల్లె వెలుగు** బనగానపల్లె సెబ్ సర్కిల్ పరిధిలో నాటు సారా అమ్మిన తయారుచేసిన అక్రమంగా తరలించిన చట్టరీత్యా నేరమని సెబ్ సీఐ వర్ధనా దేవి ఎస్సై కమలాకర్ పేర్కొన్నారు. బుధవారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కొలిమిగుండ్ల మండలం, బెలుం గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు.సెబ్ జిల్లా అధికారి రవి కుమార్ గారి ఆదేశాల మేరకు బనగానపల్లె ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రశాంతమైన జీవితం కొనసాగించాలని , ప్రశాంతతకు ఆటంకం కలిగించే నాటు సారా తయారు చేయడం కానీ తరలించడం కానీ జరుగుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. అలాగే అక్రమంగా నాటు సారా అమ్ముతున్న వారిని ఐదుగురి ని అదుపులోకి తీసుకొని వారిపై బైండర్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వర్ధనా దేవి ఎస్ఐ కమలాకర్ తెలిపారు. నాటు సారా సేవించడం వల్ల ఆరోగ్యాలు పాడు కావడమే కాకుండా గొడవలు లాంటివి గ్రామాలలో సృష్టించడం జరుగుతుందని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని వారు చెప్పారు. జీవనోపాధిగా ఇతర పనులు చేసుకుని ప్రశాంతమైన జీవితం కొనసాగించాలన్నారు. నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారాను పూర్తిగా నియంత్రించడం జరుగుతుందన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన మడకశిర వైకాపా నేతలు



**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు మార్చి 19:** తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ వారితో పాటు 20 మంది వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ఈరలక్కప్ప బాగున్నావా అంటూ ఆప్యాయంగా పులకరిస్తూ మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా అసెంబ్లీకి రావాలని ఎస్ ఎల్ ఈరలక్కప్ప ను ఆప్యాయంగా పలకరించడం జరిగిందన్నారు.

## తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ కు జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయం.




**మహానంది,మార్చి 19 పల్లె వెలుగు :-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ కు జాతీయస్థాయిలో రెండు అవార్డులు రావడం అభినందనీయం అని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం పాఠశాలకు అవార్డులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మోడల్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనకు కృషి చేస్తున్నందుకు ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు,ఉపాధ్యాయులు శైలజ,ఆసిఫా భాను,శ్రీకళను గ్రామం తరపున ఆమె ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం వృక్షశాస్త్రం ఉపాధ్యాయులు శైలజ మాట్లాడుతూ జీవవైవిద్య పరీక్షల్లో పర్యావరణం ఎంతో కీలకం అని అన్నారు.పర్యావరణం కు హాని కలుగుతే ఆ ప్రభావం జీవుల మనవడపై ఎంతగానో ఉంటుందన్నారు. ప్రస్తుతం మానవ చర్యలు కారణంగా పర్యావరణం అనేక నష్టాలకు గురవుతుందన్నారు. దీన్ని అధిగమించేందుకు అంతర్జాతీయంగా అనేక దేశాలు వివిధ కార్యక్రమాల రూపొందించి,వాటి అమలుకు ప్రణాళిక రచించాయన్నారు.దీనికోసం భారతదేశం కూడా వివిధ చట్టాలను రూపొందించి అమలు చేస్తుంది అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష,ఉపాధ్యాయులు కృష?మూర్తి, నీలం వెంకటేశ్వర్లు,శరత్ కుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు.

**కేసముద్రం, మార్చి 19 పల్లె వెలుగు: :** రాష్ట్ర శాసనసభలో బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంపై మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు దశ్రు నాయక్, ఇతర నాయకులతో కలిసి పాలభిషేకం చేసి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు చట్టసభలో ఆమోదంతో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పోలేపాక నాగరాజు, ఎండి తాజోద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్, యాదగిరి, వీరన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి, రాము, వేణు, కొండ సురేష్, కొమురయ్య, సట్ల శ్రీను, రాము నాయక్, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూలోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మేడి ఉప్పలయ్య, గందసిరి వెంకన్న, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పోకల శ్రీనివాస్, తరాల సుధాకర్, సామల నరసయ్య, ఏలేందర్, బనిశెట్టి వెంకటేష్, బద్య, హనుమ, బాల, ముజ్జూ, సుందర్ వెంకన్న, బాదవత్ సుమన్, బాలు, పిల్లి రమేష్, వెంకన్న, ఎండి నవాజ్, మామిడిశెట్టి మల్లయ్య, సారయ్య, అరుణ్, రఫీ, సిద్దు, అలీమ్, ఏకాంత చారి, సుధాకర్, గొట్టం రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపూర్ మండల కేంద్రంలో అంబరాన్ని అంటిన సంబరాలు





## ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించబడిన సందర్భంగా సంబరాలు
## 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మడమ తిప్పని పోరాట యోధుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ

**ములుగు జిల్లా న్యూస్: మార్చి 19 పల్లె వెలుగు:** వెంకటాపూర్ ( రామప్ప) మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో నిన్న చట్టం చేయడం సందర్భంగా ములుగు జిల్లా (రామప్ప)వెంకటాపూర్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ? మాదిగల పిలుపు మేరకు ఘనంగా టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగిందని ఎం ఎస్ పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ తెలియజేశారు ఈ సందర్భంగా వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల మందే గుండె చప్పుడు పద్మశ్రీ మంద కృష్ణ? మాదిగల ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడిన మహానేత అంతేకాకుండా ఈ ఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని శ్యామ్ మాదిగ తెలిపారు

అంతేకాకుండా ఒక జాతి ఉద్యమమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రకుల మైనార్టీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నాడని అందుకు ఉదాహరణ వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం రేషన్ బియ్యం కోట పెంపుదల కోసం వ వృద్ధుల వితంతువుల పెన్షన్ల కోసం పోరాటం చేసి విజయాలు సాధించిన చరిత్ర పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ? మాదిగలి గారికి ఘనత తక్కుతుందని ఆయన తెలిపారు అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులందరినీ ఏకం చేసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆపరేషన్లు చేయించడం జరిగిందని దానికి సూర్తి ఆరోగ్య శ్రీ పథకం అని ఆనాటి ముఖ్యమంత్రి నిండు శాసనసభలో తెలపడం మాదిగ జాతికే గర్వకారణం అని ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత గౌరవ పద్మశ్రీ మందకృష్ణ? మాదిగ దక్కుతుందన్నారు గడిచిన 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు

ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ %c% ఎం ఎస్ పి వెంకటాపూర్ మండల అధ్యక్షులు మోరే లింగస్వామి మాదిగ **దొమ్మటి రమేష్ మాదిగ** ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు చంటి భద్రయ్య మాదిగ రామిండ్ల రాజేందర్ మాదిగ మాజీ సర్పంచ్ గద్దమీది దేవేందర్ కుల పెద్ద మనుషులు గద్దమీది భాస్కర్ గాజుల శ్రీనివాస్ మాజీ కుల పెద్దమనిషి గద్దమీది భద్రయ్య పసుల వంశీ దూడపాక దేవేందర్ మోరే రవీందర్ ఒంటెరు రామచంద్రయ్య ఇటిక్యాల అరుణ్ కుమార్ చెరుకు రజినీకాంత్ కుక్క అశోక్ మామిడిపల్లి చరణ్ కుమ్మరి ప్రవీణ్ గద్దమీది సాగర్ తనుష్ చోటు రాహుల్ కన్నీ నాని టిల్లు రాకేష్ ఈశ్వర్ బబ్బులు మరియు తదితరులు పాల్గొన్నారు

## జయ జయహెూ అంతరిక్ష వ్యోమగామి సునిత విలియమ్స్

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 18పల్లె వెలుగు: )** భరతమాత గర్వే నుండి తొమ్మిది మాసాల తర్వాత భూమి మీదకి వచ్చిన భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునిత విలియమ్స్ కి జయహెూ జయ జయహెూ అని పత్తిపల్లి విద్యార్థులు జేజేలు పలుకుతున్నారు. సునిత విలియమ్స్ 9 నెలల 14 రోజుల అనంతరం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి భూమికి చేరిన సందర్భంగా.... పత్తిపల్లి ఉన్నత పాఠశాలలో ప్రతిభా బాలల సంఘం ఆధ్వర్యంలో సునిత విలియమ్స్ కి జయహెూ నినాదాలు, నాదాలు పలుకుతూ ప్రధానోపాధ్యాయిని సి. ప్రేమలత గారు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం బాలల సంఘం గౌరవ అధ్యక్షులు, గణిత ఉపాధ్యాయులు శ్రీ ఎస్ మురళీధర్ మాట్లాడుతూ... చిన్ననాటి నుండి శాస్త్రీయ భావనలను విద్యార్థులు అవగాహన చేసుకుని, భవిష్యత్తులో.... ఇంజనీర్,డాక్టర్, లాయర్, పోలీస్...... లాంటి వ వృత్తులతో పాటు,దేశానికి, ప్రపంచానికి, ఉపయోగపడే శాస్త్రవేత్తలు కావాలని కూడా లక్ష్యంగా పెట్టుకోవాలని మన దేశం లోని గుజరాత్ రాష్ట్రంలోని జులాసన్ గ్రామంలో పుట్టిన సునిత విలియమ్స్ ని ఈరోజు ప్రపంచమంతా పొగుడుతూ ఉంటే భారతీయులుగా మనం ఎంతో గర్వించాలన్నారు. ఈ అపురూప, అద్భుత, సందర్భాన్ని ఆదర్శంగా, మార్గదర్శకంగా, ప్రేరణగా.... తీసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు . తదుపరి పాఠశాలలోని పానల్ బోర్డులో సునిత విలియమ్స్ యాత్రను భూమికి చేరుకున్న ద ృశ్యాలను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి. ప్రేమలత గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. శివప్రసాద్ గారు మరియు ఉపాధ్యాయులు ఏ.రాజు,ఎస్. మురళీధర్,వి. శ్రీనివాస్, ఎస్. రజిత, కే. శివరాం,ఎస్ నరసింహ చారి, పి. రవి, వి.స్వామి,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు.. పాల్గొని విజయవంతం చేశారు.



# వెంకటాపూర్ మండల కేంద్రంలో అంబరాన్ని అంటిన సంబరాలు





## పాత్రికేయ మిత్రులకు ఎమ్మార్పీఎస్,ఎమ్ఎస్పీ సాజిక ఉద్యమ నమస్కారాలు

**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప) మార్చి 19 పల్లె వెలుగు:** ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో నిన్న చట్టం చేయడం సందర్భంగా ములుగు జిల్లా (రామప్ప)వెంకటాపూర్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ? మాదిగ పిలుపు మేరకు ఘనంగా టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగిందని %బీ ా ా% ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ తెలియజేశారు ఈ సందర్భంగా వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల మందే గుండె చప్పుడు గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ? మాదిగ గారి ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడిన అంతేకాకుండా ఈ ఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని శ్యామ్ మాదిగ తెలిపారు అంతేకాకుండా ఒక జాతి ఉద్యమమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రకుల మైనార్టీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నాడని అందుకు ఉదాహరణ వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం రేషన్ బియ్యం కోట పెంపుదల కోసం వ వృద్ధుల వితంతువుల పెన్షన్ల కోసం పోరాటం చేసి విజయాలు సాధించిన చరిత్ర గౌరవ శ్రీ మందకృష్ణ? మాదిగ గారికి ఘనత తక్కుతుందని ఆయన తెలిపారు అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులందరినీ ఏకం చేసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆపరేషన్లు చేయించడం జరిగిందని దానికి సూర్తి ఆరోగ్య శ్రీ పథకం అని ఆనాటి ముఖ్యమంత్రి నిండు శాసనసభలో తెలపడం మాదిగ జాతికే గర్వకారణం అని ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత గౌరవ పద్మశ్రీ మందకృష్ణ? మాదిగ గారికి దక్కుతుందన్నారు గడిచిన 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షులు మోరే లింగస్వామి మాదిగ **దొమ్మటి రమేష్ మాదిగ** ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు చంటి భద్రయ్య మాదిగ రామిండ్ల రాజేందర్ మాదిగ మాజీ సర్పంచ్ గద్దమీది దేవేందర్ కుల పెద్ద మనుషులు గద్దమీది భాస్కర్ గాజుల శ్రీనివాస్ మాజీ కుల పెద్దమనిషి గద్దమీది భద్రయ్య పసుల వంశీ దూడపాక దేవేందర్ మోరే రవీందర్ ఒంటెరు రామచంద్రయ్య ఇటిక్యాల అరుణ్ కుమార్ చెరుకు రజినీకాంత్ కుక్క అశోక్ మామిడిపల్లి చరణ్ కుమ్మరి ప్రవీణ్ గద్దమీది సాగర్ తనుష్ చోటు రాహుల్ కన్నీ నాని టిల్లు రాకేష్ ఈశ్వర్ బబ్బులు మరియు తదితరులు పాల్గొన్నారు

**ఉద్యమాభివందనాలతో.**
**కాడపాక శ్యామ్ మాదిగ**
**మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి**

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**కేసముద్రం, మార్చి 19 పల్లె వెలుగు:** కసముద్రం మండలం పెనుగొండ జడ్పీ హైస్కూల్ లో బుధవారం కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ రూ.5వేలతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పరీక్షా సామాగ్రిని పదవ తరగతి విద్యార్థులకు ఎంఈఓ కాలేరు యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అందించే సహకారాన్ని పదవ తరగతి విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత ఫలితాలను సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు లయన్స్ క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, పాస్ట్ జెడ్పీ యర్సం శ్రీరాములు, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కరుణాకర్, మారం సమ్మిరెడ్డి, ఇన్ చార్జి హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాణ సామానులైన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు నా నమస్కారం.

### ములుగు డిసిసి అధ్యక్షులు పైడకుల అశోక్



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 19 పల్లె వెలుగు:** ములుగు జిల్లా లోని అన్ని మండలాలలో మన ప్రియతమా నాయకురాలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %c% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క గారికి వ్యక్తిగత %ా ా% లు %ా ా% లు ఎవ్వరు లేరు కొందరు వ్యక్తులు జిల్లా, మండల అధికారుల వద్ద మంత్రి గారి %ా ా% లు అని చెప్తున్నారు అని తెలిసింది ఇది తప్పు మంత్రి గారి పి ఏ లు మంత్రి గారితో పాటు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లోనే వుంటారు మండలం లో కార్యకర్తలు, నాయకులు (లీడర్ లు ) వుంటారు ఇది గమనించగలరు క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారు అయినా చర్యలు తీసుకుంటాం అని తెలుపుతూ మీ సోదరుడు పైడకుల అశోక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములుగు

## పాలాభిషేకం మండల కేంద్రం లో
### నాగల్ గిద్ద మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్



**నాగల్ గిద్ద మండల /మార్చ్/19/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం...... కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు ఘనవిజయాలు,బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు,రాజీవ్ యువ వికాస పథకం అసెంబ్లీ లో చట్టం చేయడం,యువ వికాసంపథకం దిగ్విజయం గా ప్రారంభించడంతో నారాయణ ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ ఆదేశాల మేరకు నాగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో పాలాభిషేకం విజయవంతం చేయవలసిందిగా కార్యకర్తలకు మండల మాజీఎంపీటీసీలు మాజీజడ్పీటీసీలు మాజీఎంపీపీలు ముఖ్య నాయకులు మండల ఎస్సి సెల్, బిసి సెల్, ఎస్టీ సెల్, నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను

## అక్రమంగా చందాలు వసూలు చేస్తే సహించేది లేదు...

**పల్లె వెలుగు: వెలుగోడు :** పట్టణంలోని కొంతమంది శ్రీశైలంలో కాటేజీలు నిర్మిస్తున్నామని. కాశిరెడ్డి నాయన ఆశ్రమాలు వేడుతున్నామని తాము రెడ్లమని చెప్పుకుంటూ అక్రమంగా చందాలు వసూలు చేస్తే సహించేది లేదని వెలుగోడు పట్టణానికి చెందిన ముక్కు మల్ల భాస్కర్ రెడ్డి అన్నారు ఆయన మాట్లాడుతూ తాము రెడ్ల పేరు చెప్పుకొని రాజమండ్రిలో కొంతమంది పట్ల పద్ధారని తెలిపారు పోలీసులు విచారించగా రూ 20 లక్షల వసూలు చేసినట్లు తెలిసింది అని అన్నారు వారిని పోలీసులు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


# మొక్కై వంగనిది - మానై వంగుతుందా?

**విపరీత ధోరణితో అగమ్య గోచరం కానున్న విద్యార్థుల భవిత.**
**ఆందోళన కలిగిస్తున్న వరుస సంఘటనలు.**
**విద్యా హక్కు చట్టంతో ఉపాధ్యాయులకు సంకెళ్లు.**
**నిస్సహాయ స్థితిలో ఆవేదన చెందుతున్న వైనం**
**తల్లిదండ్రుల అతి గారాబం లేదా అసలు పట్టించుకోకపోవడం రెండూ తప్పే.**
**తీవ్ర దుష్ప్రభావం చూపిస్తున్న సినిమాలు, సోషల్ మీడియా.**
**ప్రశ్నార్థకం కానున్న విద్యార్థుల భవిష్యత్తు - సమాజ కంఠకులుగా మారే పెను ప్రమాదం.**
**నేడు బెత్తమే వారిని మార్చలేక పోతే భవిష్యత్తులో లాఠీలు మార్చాల్సి వస్తది.**
**ఇవి డేంజర్ బెల్స్ - ప్రభుత్వాలు, మేధావులు ఆలోచించాల్సిన తరుణం.**
**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు ల ఉద్ఘాటన.**





**కేసముద్రం, మార్చి 19పల్లె వెలుగు: :** ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రభుత్వ పాఠశాల గోడపై పదవ తరగతి విద్యార్థి దమ్ముంటే పట్టుకోరా ఇన్విజిలేటరు, పట్టుకుంటే వదిలేస్తా బుక్కులెట్టు, నీ అవ్వ తగ్గేదేలే అని పుష్ప సినిమాలోని అల్లు అర్జున్ డైలాగ్ ను కాపీ కొట్టి రాసిన డైలాగ్ చూసి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ సినిమాలు, సోషల్ మీడియా విద్యార్థులపై తీవ్ర దుష్ప్రభావాన్ని కలిగిస్తున్నాయని, విద్యాహక్కు చట్టం కూడా విద్యార్థులను దండించరాదని చెప్పడం, తల్లిదండ్రుల అతి గారాబం లేదా అసలు పట్టించుకోకపోవడం వలన క్రమశిక్షణ లేకుండా పోయిందన్నారు. విద్యార్థులు ఏం చేసినా అడిగే వారే లేరని, వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. వీరికిస్తున్న అతి స్వేఛ్ఛ వలన మంచి చెప్పే ప్రయత్నం చేసే ఉపాధ్యాయులపై దాడులు చేయడం, పాఠశాలలో దురలవాట్లకు లోను కావడం, భిన్న రకాల హెయిర్ స్టైల్ లతో ఆకతాయిలుగా మారుతున్నారన్నారు. ఇవన్నీ చూస్తూ విద్యార్థులను సరిదిద్దలేక ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉపాధ్యాయులు ఉంటూ ఎంతో మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎంత చెప్పినా చదువులో రాణిస్తలేరని, అలా అని మిమ్మల్ని దండించలేకపోతున్నామని, ఇప్పటికైనా చదవండి" అని ప్రాధేయ పడుతూ ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాష్టాంగ నమస్కారం చేసి, గుంజీలు తీయడం సమస్య తీవ్రతను తెలియజేస్తుందన్నారు. చిన్నతనంలోనే తప్పు చేసినప్పుడు బెత్తంతో శిక్షిస్తే ఇంకొకసారి ఆ తప్పు చేయడానికి భయపడతారని, లాఠీలతో మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడదని వివరించారు. కానీ పిల్లలను దండిస్తే ఉపాధ్యాయులను నిందించడం, వారిపై దాడులు చేయడంలాంటి సంఘటనలు ఎన్నో చూసామన్నారు. మొక్కై వంగనిది మానై వంగుతుందా" అని ప్రశ్నించారు?. చిన్నతనంలోనే మంచి అలవాట్లు నేర్పిస్తే తల్లిదండ్రులు, గురువులు గర్వించే లాగా తమ భవిష్యత్తుని తీర్చిదిద్దుకుంటారని అన్నారు. అతి స్వేఛ్ఛ ఇచ్చి ఇలాగే వదిలేస్తే సమాజ కంఠకులుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు. ఇప్పుడు జరిగిన సంఘటనలన్నీ సమాజానికి డేంజర్ బెల్స్ మోగించినట్లేనని, ఇంకా నిర్లక్ష్యం వహిస్తే జరిగే నష్టాన్ని ఎవరూ కూడా ఊహించలేరన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు, మేధావులు, ప్రభుత్వాలు ఆలోచించాలని సూచించారు. చట్టంలో మార్పు తీసుకొస్తే విద్యార్థుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడం కష్టమేమీ కాదని, తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు.



# రెండో రోజు ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్







**విజయవాడ చీఫ్ బ్యూరో మార్చి 19పల్లె వెలుగు:** విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2025 రెండు రోజు బుధవారం కూడా ఉత్సాహంగా సాగాయి. రెండో రోజు క్రికెట్, వంద మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, షటిల్ బ్యాడ్మింటెన్, టెన్నీ కాయిట్ తదితర పోటీలు జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు సవిత, అనిత తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంత్రి సవిత స్టేడియంలో ఉత్సాహంగా కలియ తిరుగుతూ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులను ఉత్తేజపరిచారు. లి మంత్రి సవిత కూడా షటిల్ బ్యాడ్మింటెన్, టెన్నీ కాయిట్, మ్యూజిక్ చైర్ లో పాల్గొని సత్తా చాటారు. షటిల్ బ్యాడ్మింటెన్ మిక్సడ్ డబుల్స్ ఫైనల్స్ లో ఎమ్మెల్యే భూమా లు అఖిలప్రియ, జయనాగేశ్వరరెడ్డి జోడితో మంత్రి టీజీ భరత్ తో కలిసి మంత్రి సవిత బరిలోకి దిగారు. అదుతేమైన షాట్ లు, వ్యాలీలతో ఫైనల్స్ లో మంత్రి సవిత టీమ్ విజయం సాధించి విన్నర్ గా నిలిచింది. లి మహిళా సింగిల్స్ లో జరిగిన షటిల్ బ్యాడ్మింటెన్ లో కూడా మంత్రి సవిత అదుతేమైన విజయం సాధించారు. ప్రత్యర్థి, ఎమ్మెల్యే పల్లె సింధూరెడ్డిపై మంత్రి సవిత విజయం సాధించి, మహిళా సింగిల్స్ లో విన్నర్ గా నిలిచారు. మ్యూజికల్ చైర్స్ క్రీడలోనూ మంత్రి సవిత సత్తా చాటారు. ఈ పోటీలో రన్నరప్ నిలిచారుటెన్నీకాయిట్ లోనూ మంత్రి సవిత అదుతేమైన ప్రతిభ చాటారు.

## స్థానిక వేంపల్లి రోడ్డు లో ఉన్న ఏటీఎంలో దొంగతనానికి పాల్పడ్డ కొత్త మాస్ సుధీర్, అభిషేకం

**ఎర్రగుంట్ల పల్లె వెలుగు: పత్రిక మార్చి 19** కడప జిల్లా :-సెభాష్ ఎర్రగుంట్ల పోలీస్.....కొనియాడుతున్న ఎర్రగుంట్ల ప్రజలు..ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ బాబు ప్రెస్ మీట్...ఎర్రగుంట్లలోని ఐసీఐసీఐ ఎటిఎం చోరీ యత్నం...స్థానిక వేంపల్లి రోడ్ లో వున్న ఎటిఎం ను దొంగతనానికి పాల్పడ్డ కొత్తమాస్ సుదీకర్, అభిషేకం....ఎటిఎం లో డబ్బులు లోడ్ చేసే వ్యక్తులే దొంగ తనానికి పాల్పడటం గమనార్హం..ఈ నెల 17 న మిట్ట మధ్యాహన్న%శీ% 1:30 సమయం లో సెక్యూర్ వాల్యూ కంపెనీ ద్వారా డబ్బులు లోడ్ చేసే కొత్తమాస్ సుదీకర్ తండ్రి రత్నాకర్ తొండల దీన్నే గ్రామంగాలిపోతుల అభి శేఖం తండ్రి నరసింహ వీరు వకె ఊరుకు సంబందించిన వారు వీరు ఇరువురు చెడు వ్యాసనాలకి లోబడి దాదాపు ముప్పై లక్షలవరకు బ్యాంకు డబ్బును వాడుకోవడం జరిగిందిసదరు డబ్బును బ్యాంకు యాజమాన్యం తెలియడంతోరికవరి క్రింద కంతు ల రూపం లో రికవరీ జరుగుతుంది...వీరు పేకాట, బెట్టింగ్ లాంటి చెడు వ్యాసనాలకు అలవాటుపడి లక్షలల్లో అప్పులు..అప్పు కట్టడానికి వీలు లేక పనిచేసిన ఎటిఎం నే టార్గెట్ చేసిన ముద్దాయిలు...గ్యాస్ కట్టర్, టాటా విష్ట కారులో వచ్చి మధ్యాహణ?ం సమయంలో ఎటిఎం పై కట్ చేసి విఫల ప్రయత్నం....డోర్ ఓపెన్ కాక పోవడం తో దొంగ లు పరార్....బ్యాంకు వారు కంప్లైంట్ ఇవ్వడం తో పోలీస్ లు అతి తక్కువ సమయం లో నే దొంగలను పట్టుకుని కోర్టుకి అప్పగిస్తున్నట్లు సీఐ నరేష్ బాబు తెలిపారు...పిల్లలు ఇలాంటి



చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా తల్లి తండ్రులు జాగ్రత్త పడాలని తెలిపారు... తక్కువ టైం లోని ముద్దాయిలని పట్టుకోవడం పట్ల జమ్మలమడుగు %ఱూ% గారు ఎర్రగుంట్ల పోలీసులని అభినందించారు....

# ఆలదపల్లిలో తాగునీరు సమస్య కు మాజీ ఎమ్మెల్సీ స్పందన

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ మార్చి 19:** మండల పరిధిలోని ఆలదపల్లి వేసవి కాలం ఎండ తీవ్రతకు ఉన్న బోరు బావులన్నీ ఇంకిపోవడం త్రాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఆలలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మంజు తారక్, మాజీ సర్పంచ్ పాండురంగప్ప తదితరులు కలిసి మండల కన్వీనర్ గణేష్ సహకారంతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ద ృష్టికి తీసుకెళ్లడంతో ఎప్పటికప్పుడు స్పందించి ఆలదపల్లి గ్రామానికి బోర్వెల్ను పంపించి తన సహాయ ఉదారతను చాటుకున్నందుకు గ్రామస్తులు మరియు గ్రామ పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ గణేష్ హాజరయ్యారు. గ్రామంలో నీటి సమస్య ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ప్రభుత్వం ముందుంటుందని తెదేపా నాయకులు మంజు తారక్ మాజీ సర్పంచ్ పాండురంగప్ప తెలిపారు.



## ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె వరకు రోడ్డు వేయండి,

### గుంతల రోడ్డుతో ప్రయాణికులు నిత్యం నరకయాతన



**ఎమ్మిగనూరుపల్లె వెలుగు: మార్చి 19** కర్నూల్లో రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ ఏ వి ఎఫ్ )ఆధ్వర్యంలో రోడ్లు భవనాల ఉప పర్యవేక్షక ఇంజనీర్( %=ఒదీ ఱఎ రా. జు%) వై. సిద్ధరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థ సంఘం జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి కమ్మల దీన్నే వరకు మాలపల్లి మీదగా కోసిగి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారయ్యిందని ఈ రోడ్డు పరిధిలో ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గ గ్రామాలు ఉన్నాయని నిత్యం ఎమ్మిగనూరుకు చదువుకొనుటకు వెళ్లే విద్యార్థులు అలాగే నిత్యం కూలీ పనులకు వెళ్లే మహిళలు వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుండి ఎమ్మిగనూరుకు వచ్చే రైతులు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్న పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు మరి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు గుంతల రోడ్డుతో మధ్యలోనే ప్రసవించిన దుస్థితి నెలకొని ఉన్న పట్టించుకునే నాధుడే కరువు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు ఈరోడ్డు వేసి 20 సంవత్సరాలు పైన అయ్యిందని అడుగుకో గుంతగా వర్షాకాలం అయితే రోడ్డు చెరువును తలపించే విధంగా తయారయ్యిందని అన్నారు మరియు ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద లక్ష్మీనరసింహస్వామికి వెళ్లే భక్తులు నిత్యం నరకయాతన చూస్తున్నారని వారు వివరించారు ఇకనైనా అధికారులు నాయకులు స్పందించి ఈ రోడ్డు వెయ్యాలని వారు కోరారు

## గిరిజనులకు సాగుభూములు ఇవ్వాలని సిపిఎం డిమాండ్.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 19 పల్లె వెలుగు: :** రుద్రవరం మండలం లోని కే.కొత్తూరు చెంచు గూడెం లో నివసిస్తున్న చెంచులకు, మరియు హరి నగరం, ఆలమూరు ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులందరికీ సాగుకు అనుకూలమైన ప్రభుత్వ బంజరు, ఫారెస్ట్ భూములు ఇవ్వాలని, లేకుంటే ఐ టి డి ఏ ద్వారా చెంచులకు ప్రభుత్వముకొనుగోలు చేసే అయినా వ్యవసాయ సాగు భూములు ఇచ్చివారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుసభ్యులు టి.రామచంద్రుడు, మరియు గిరిజన గూడెం సీపీఎం నాయకులు , సౌరం హనుమంతు, పి అజయ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూసుమారు 30 సంవత్సరాల నుండి కే.కొత్తూరు చెంచుగూడెంలో సుమారు 60 కుటుంబాల చెంచులు నివసిస్తుంటే, కేవలం 30 కుటుంబాలకు మాత్రమే 30 ఎకరాల సాగు భూమిని 25 సంవత్సరాల క్రితం ఇచ్చారని, ఈ భూముల్లో నీటి సౌకర్యం లేకపోవడం వల్ల వర్షం కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటుందని కావున ప్రభుత్వం జోక్యంచేసుకుని భూముల్లో బోర్లు వేయించాలని, అలాగే భూమి లేని కుటుంబాలన్నింటికీ భూమిని ఇవ్వాలని, రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న వారికి, రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, అర్హులైన వ ృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకుల ముందుగిరిజనులు తమ ఆవేదనను వెల్లబుచారు.

## గ్రామాల్లో ప్రజలు అన్నదమ్ములవలే జీవించండీ

### -నేరాలు, మోసాలపై అవగాహన కార్యక్రమం

### -డి.ఎస్.పి రామాంజి నాయక్



**కొత్తపల్లి:పల్లె వెలుగు:** గ్రామాలలో ప్రజలు కుల, మతాలు అనే భేదం లేకుండా అన్నదమ్ములవలే జీవించాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో రాత్రి నేరాలు, మోసాలపై ప్రజలకు గ్రామసభకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతతకు మారుపేరన్నారు. ప్రజలందరూ గ్రామాల్లో అల్లర్లు, గొడవలు, ఘర్షలు, అసాంఘీక కార్యకలాపాలు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. గ్రామాలలో," మద్యం, నాటుసారా అమ్మితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిధంగా మహిళలపై జరిగే నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాల్యవివాహలు చేయడం వంటివి చట్టరిత్య నేరమన్నారు. మహిళలకోసం ప్రత్యేక శక్తి యాప్ ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ క్రైమ్, బ్యాంకు నందు జరిగే మోసాలు, ఆన్లైన్ మోసాలు, ఓటీపీ నెంబర్స్ అడిగితే ఇవ్వకూడదని సూచించారు. ఆదేవిధంగా కుటుంబ కలహాలతో చాలమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రతి సమ్యకు పరిష్కారం ఉంటుందని తొందరపడి ప్రాణాలు తీసుకోకూడదని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్కుమార్ రెడ్డి, ఎస్ఐ ఎం.కేశవ, గ్రామప్రజలు ఉన్నారు.

## మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 19 పల్లె వెలుగు:** రుద్రవరంమండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల పని దినములు త్వరలోనే పూర్తికానున్నాయని ఉపాధి హామీ ఈసి సుబ్బన్న తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు 2500 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా వారికి పని దినాలు రెండు లక్షల 64 వేలు పని దినాలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయగా నేటికీ 91.21% శాతం పూర్తి అయినట్లు తెలిపారు. మిగతా పని దినాలు మూడు రోజుల లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చేసిన పనికిరాను ఒక ఉపాధి కూలీకి 259 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు రుద్రవరం మండలానికి పాంఫండ్స్ 60 టార్గెట్ ఇవ్వగా 58 ఎస్టిమేట్ వేయడం జరిగింది. వీటిలో 43 పూర్తి చేయగా మిగతావి త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఉపాధి హామీ నిధులతో మినిగో కులాలు మండలానికి 23 శాంక్షన్ అయ్యాయి 21 పూర్తి కాగా రెండు మాత్రం వివిధ కారణాల వలన పూర్తి కాలేదన్నారు. మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాలలో టెంట్లు వేసి, నీటి సౌకర్యం మరియు వైద్యం కిట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి మేటీలకు ఆదేశించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధి కూలీలు ఉపాధి కల్పించిన కూటమి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలుపుకున్నారు. అదేవిధంగా రావాల్సిన ఉపాధి హామీ వేతనాలను త్వరలోనే ప్రభుత్వం వారు మంజూరు చేయవలసిందిగా వేడుకున్నారు.

## కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం

### ఆసుపత్రి సూపరిండెండెంట్ డాకె.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు: .**...కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఈరోజు పరిపాలనా సిబ్బందితో ఆసుపత్రి మరియు కళాశాలల వద్ద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నిధులు మరియు మందులు ఔషధాల సేకరణ, లాజిస్టిక్స్, శస్త్రచికిత్సా, వైద్య పరికరాలు మరియు ఆసుపత్రికి అవసరమైన అన్ని వస్తువులు మరియు సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన అన్ని ఒప్పందాలు, ఏసీలు, లిఫ్టులు, %ూూ%, నీటి సరఫరా, %×ు% హార్డ్ వేర్ మరియు ఇతరులకు వార్షిక నిర్వహణ ఒప్పందాలు ఆసుపత్రి మరియు కళాశాల యొక్క సివిల్ మరియు ఎలక్ట్రికల్ నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను సంబంధించిన వాటిపై సంక్షించినట్లు తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన ఫైళ్లపై ఆలస్యం లేకుండా సకాలంలో విధులకు వచ్చి పనులను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన ఫైళ్లపై ఏవైనా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, ఏడి, మల్లేశ్వరమ్మ మరియు అనిల్ కుమార్ రెడ్డి, ఏవో శ్రీనివాసులు, అకౌంటెంట్లు లతీఫ్ బెగ్, శ్రీనివాసులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్ లో జీహెచ్ఎంసీకి రూ.3101.21 కోట్లు కేటాయించడం పై మేయర్ హర్షం

హైదరాబాద్, చీఫ్ బ్యూరో మార్చి 19:పల్లె వెలుగు రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.3101.21 కోట్లు కేటాయించడం పై నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి జిహెచ్ఎంసి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించేందుకు క ృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రిలకు క ృతజ్ఞతలు తెలిపారు. గతంలో జిహెచ్ఎంసి ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించడం కష్టంగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడ్జెట్ లో 10 వేల కోట్లు కేటాయించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ హామీ అమలు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ద్వారా జిహెచ్ఎంసి కి రావాల్సిన 3030 కోట్లు విడుదల చేసినట్లు మేయర్ వెల్లడించారు. ఇట్టి నిధులతో ఉద్యోగుల వేతనాలు మొదటి తేదీన జీతాలు చెల్లింపుతో పాటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రతి జోన్ కు 25 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మేయర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయింపు చేసిన నిధులతో పాటుగా నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి హెచ్ సిటీ ద్వారా రూ.7032 కోట్ల అంచనా వ్యాయంతో సుమారు 40 పనులు రోడ్డు వెడల్పు, ఆర్ ఓ బి లు, అండర్ పాసులు, ఫ్లైఓవర్ పనులు చేపట్టి హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా అభివ ృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేష క ృషి చేస్తున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నగర సుందరీకరణ కు రూ.150 కోట్లు, వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు 100 కోట్లు, నాలాల అభివ ృద్ధికి రూ. 585 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుంతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు.



## మండల వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరావు



నందవరం పల్లె వెలుగు మార్చి 19 నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించిన మన ప్రియతమ నేత, పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కి, బుట్టా శివ నీలకంఠ కి, బుట్టా ప్రతుల్ కి నా హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ నియామకంలో నాకు అండగా నిలిచిన నందవరం మండల నాయకులకు, మండలంలోని ఆయా గ్రామాల నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీ అందరి ఆశీస్సులు, సహాయ సహకారాలతో నాపై ఉంచిన నమ్మకాన్ని నెరవేర్చడానికి పాటుపడతాను. పార్టీ బలోపేతానికి నా శక్తిమేరకు క ృషి చేస్తూ, పార్టీ పెద్దల సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతాను. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచేందుకు అహర్నిశలు శ్రమిస్తూ బుట్టా రేణుక విజయం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలియజేస్తున్నాను.

## మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి సభ లో పాల్గొన్న మంత్రి సీతక్క

### అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీరాజ్ అండ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా బ్యూరో మార్చి 19( పల్లె వెలుగు ) మల్లు స్వరాజ్యం తరహాలోని నేను అడవి నుంచి అసెంబ్లీలో అడుగు పెట్టాను. ఆమె చేసిన పోరాటాల నుంచి నేను సూర్తి పొందాను

ఉన్నత కుటుంబంలో పుట్టి వందలాది ఎకరాలను త్యాగం చేసి పేదల కోసం పోరాటాలు చేశారు ములుగు నర్సంపేట వంటి ప్రాంతాల్లో దల కమాండర్ గా మల్లు స్వరాజ్యం పనిచేశారు

మల్లు స్వరాజ్యం సూర్తితో జీవితాన్ని చదివి ప్రజా జీవితంలోకి అడుగు పెట్టాను

జనంతో మమేకం అవ్వడం మల్లు స్వరాజ్యం నుంచి నేర్చుకున్నాను మల్లు స్వరాజ్యం లాగానే నా జీవితం కూడా సాగింది.అడవి నుంచి బయటికి వచ్చిన తర్వాత రాజకీయ రంగాన్ని నేను ఎంచుకోవడానికి మల్లు స్వరాజ్యమే కారణం అని మంత్రి గుర్తు చేశారు తెలంగాణ అంటేనే పోరాటం, త్యాగం ఆ పోరాటానికి త్యాగానికి మల్లు స్వరాజ్యం నిలువెత్తు రూపం.తెలంగాణ త్యాగదనుల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించేందుకు మా ప్రభుత్వం పనిచేస్తుంది

అందుకే మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాను.తెలుగు యూనివర్సిటీకి తెలంగాణ వైతాళికుడు సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాం. ప్రజా యుద్ధనౌక గద్దర్ ను గుర్తు చేసే విధంగా ఆయన పేరుతో అవార్డులు ఇస్తున్నాం తెలంగాణ మట్టి మనుషులైన గోరేటి, పాశం యాదగిరి వంటి వారికి సన్మానాలు చేశాము తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణకు విముక్తి కలిగింది విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించిన మల్లు స్వరాజ్యం ప్రజలకు గుర్తుండేలా పనిచేస్తాం మల్లు స్వరాజ్యం విగ్రహ ఏర్పాటు విషయంలో నా వంతు పాత్ర పోషిస్తా మహిళా సమానత్వం కోసం, పేదరిక నిర్మూలన కోసం మల్లు స్వరాజ్యం చివరి వరకు పోరాటం చేశారు.ఆమె సూర్తిగా పేదరిక నిర్మూలన కోసం, వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం మనమంతా పనిచేయాలి అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు





## ఎండల తీవ్రత ద ృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ...



ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 19పల్లె వెలుగు ములుగు జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి గారి జ్ఞాపకార్థం ములుగు జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ గారి ఆధ్వర్యములో చలి వేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క . ఈ సందరరేగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి వర్యులు సీతక్క .. మాట్లాడుతూ రోజు రోజుకు ఉషో?గ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా చిన్నపిల్లలు, వ ృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలనిఅత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలనుతీసుకోవాలన్నారు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ . జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఇంటర్మీడియట్ మిత్రులు.



కేసముద్రం, మార్చి 19 పల్లె వెలుగు కోరుకొండపల్లి గ్రామానికి చెందిన గుజ్జునూరి యాకయ్య ఈ నెల 10న గుండెపోటుతో మరణించాడు. యాకయ్య ఇంటర్మీడియట్ మిత్రులు యాకయ్య మరణానికి చింతిస్తూ అతని కుటుంబానికి అండగా ఉంటామని అందరు కలిసి ఆర్థిక సహాయంగా రూ.35 వేలను యాకయ్య భార్య, కుమారునికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొరండ్ల లక్ష్మణ్, మహ్మద్ జావిద్, నర్సింగోజు రాజయ్య, వెన్ను భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిల్‌గేట్స్ తో ముగిసిన ఏపీ సీఎం చంద్రబాబు భేటి



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తెదేపా శ్రేణులు





మడకశిర/రోళ్ళ పల్లె వెలుగు మార్చి 19: మడకశిర నియోజకవర్గం రోళ్ళ మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం భూతప్పసేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర, కరా?టక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే కార్యక్రమం ఉంటుందని తెలుసుకొని స్థానిక మండల కన్వీనర్ దాసిరెడ్డి మరియు తోటి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వారి ఆదేశాల మేరకు భక్తులకు తినే ఆహారంకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అన్నదానం రోళ్ల ప్రత్యక్ష, పరోక్ష సహకారానికి, విరాళాలు అందజేసిన నాయకులకు, కార్యకర్తలకు,శ్రమ దాతలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పల్లె నిద్ర పోగ్రామ్ స్త్రీ మహిళల సంరక్షణ కొరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం .

### గడివేముల ఎస్ఐ. నాగార్జున రెడ్డి.



గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని కే. బొల్లవరం గ్రామంలో గడివేముల ఎస్ఐ సీసీ. నాగార్జున రెడ్డి తన సహచర పోలీస్ సిబ్బందితో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో బాలికలు మరియు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,యుక్త వయసు రాకుండా బాలికలకు వివాహాలు చేయరాదని,మహిళల కోసమే శక్తి యాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,చరవాణి ఉన్న మహిళలందరూ శక్తి యాప్ ను సేవ్ చేసుకొని,ఇబ్బందికర పరిస్థితులలో సమాచారం అందించాలని, బాలురకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని,బాలురు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు జీవితాంతం బాధపడవలసి వస్తుందని, యువత ఎక్కువగా ఆన్లైన్ గేమ్లపై మక్కువ చూపుతూ ఆన్లైన్ గేమ్ లకు ఆకర్షితులై బెట్టింగ్ మ్యాచులు ఆడేందుకు రుణాలు పొందుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని.. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం సెల్ ఫోన్ లో ఏం చేస్తున్నారో పర్యవేక్షించవలసిన అవసరం ప్రతి తల్లిదండ్రులకు ఉందని హితవు పలికారు.



## ఎమ్మిగనూరు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు టి. మురళి నాయుడు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 19 ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు, గొనెగండ్ల, నందవరం మండల కమిటీల నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ సందరరేగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు టి. మురళి నాయుడు మాట్లాడుతూ, నియమితులైన ప్రతి కమిటీ సభ్యుడికి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతంలో నూతన కమిటీలు ముఖ్య భూమిక పోషించనున్నాయని, నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని పిలుపునిచ్చారు. టి. మురళి నాయుడు మాట్లాడుతూ, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక గెలుపే మన లక్ష్యం అని స్పష్టం చేశారు. పార్టీ గెలుపుకోసం ప్రతి కమిటీ సభ్యుడు కష్టపడి పనిచేయాలని, నూతనంగా నియమితులైన సభ్యులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,జగన్ ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన పాలనలో ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు, సంక్షేమ విధానాలు, అభివ ృద్ధి కార్యక్రమాలు గురించి ప్రతి గ్రామంలో ప్రచారం జరపాలని కమిటీ సభ్యులకు టి. మురళి నాయుడు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల వలన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పడ్డాయని అయన తెలిపారు.

ఎమ్మిగనూరు, గొనెగండ్ల, నందవరం మండల కమిటీల్లోకి సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేయడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి, ముందుకు సాగేందుకు ఈ కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. నియమితులైన ప్రతి సభ్యుడు, స్థానిక సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు అండగా నిలవాలని టి. మురళి నాయుడు సూచించారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధి మార్గంలో దూసుకెళ్తోందని, రానున్న ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి పార్టీ తరపున అత్యధిక మెజారిటీతో గెలుపొందడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులు పార్టీకి అంకితభావంతో పని చేయాలని, గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ.





**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి.**
**రంజాన్ చాలా గొప్ప పండుగ.**
**ముస్లిమ్ సోదరులకు అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు.**
**ఇఫ్తార్ విందులో పాల్గొన్న..రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో మార్చి 19 పల్లె వెలుగు ) మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం లీలా గార్డెన్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షభరిష్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం మంత్రి సీతక్క ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్ర మములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ గారు అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రఫీక్, డి పి ఓ దేవ్ రాజ్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి సీడీపీఓ శిరీష.



కేసముద్రం, మార్చి 19పల్లె వెలుగు కేసముద్రం మండల వెలుగు కార్యాలయంలో బుధవారం సీడీపీవో శిరీష అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు సమయ పాలన పాటించి, తల్లులకు, పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని, పిల్లలకు ఫేస్ క్యాప్చర్ చేయాలని, పిల్లల బరువు, ఎత్తు సరిగా తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కె.దుర్గ, ప్రేమజ్యోతి, విజయ, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ హరిష, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవా సంస్థలు యజమానులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి





**రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రము లలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**
**చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్వఛరేద సంస్థలు ముందుకు రావాలి.**
**జిల్లాలో 139 గ్రామాల్లో సోలార్ సిస్టమ్ ద్వారా నీరు అందిస్తున్నాం.**
**బోర్వెల్స్ ద్వారా నీరు అందిస్తున్నాం.**
**బోర్ వెల్స్ అనుమతి లేని అటవీ ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లతో నీటి సరఫరా.**
**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 19 పల్లె వెలుగు ప్రస్తుత వేసవి కాలంలో ప్రజల దప్పికను తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ రాజ్ శాఖ నుండి మండల కేంద్రము లలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ, స్వఛరేద సంస్థల యజమానులు చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని

గాంధీ పార్క్ వద్ద గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మండుతున్న ఎండల సమయంలో పలు మండలాల నుండి ప్రజలు తమ అవసరాలు నిమిత్తం జిల్లా కేంద్రానికి చేరుకున్న సమయంలో తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా పంచాయితీ రాజ్ శాఖ నుండి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు అదే విధంగా త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా చలి వేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, జిల్లా యంత్రాంగం సహకారంతో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేస్తామని సితక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారుజిల్లా పంచాయితీ అధికారి దేవ్ రాజ్, ఎం పి డి ఓ రామక్రిష?, ఎం పి ఓ రహీం, ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన మత్స్య సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి




ములుగు జిల్లా ప్రతినిధి. మార్చి 19 పల్లె వెలుగు ఈరోజు ములుగు జిల్లాలోని గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఆధ్వర్యంలో భారత మత్స్య పరిశోధనా సంస్థ న్యూఢిల్లీ వారి సహకారంతో మత్స్య పరిశోధనా సంస్థ సైంటిస్టులు నిర్వహించినటువంటి ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా ఈరోజు హైదరాబాదులోని మాసబ్ ట్యాంకులోని డిస్టిక్ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీస్ మరియు రాజేంద్రనగర్ లోని ఎన్ ఎఫ్ డీ బీ నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫీసులను సందర్శించడం జరిగింది. ఈ ఎక్స్పోజర్ విజిట్ లో ఆదివాసీ గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎలా చాపల ఉత్పత్తి చేయాలి ఇలా చాపలు సాగు చేయాలి ఏ ఏ రోగాలు వస్తాయి ఎలా గుర్తించాలి అనే అంశాలపై మూడు రోజుల పాటు సుదీరంగా జరిగిన విసిటింగ్ లో ఆయా రకాల చేపల పెంపకం పెంపకం చేసే రైతుల దగ్గరికి వెళ్లి చేపల పెంపకం లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎకరానికి ఎన్ని వేయాలి రోగాలు వస్తే గుర్తించడం ఎలా ఏరోగానికి ఏ మందు వాడాలి చేప పిల్లలు ఎలా ఉత్పత్తి చేయాలి అనే అంశాలపై చర్చించడం జరిగింది మరియు ఎన్ఎఫ్డిబి నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ భారత మత్స్య అభివృద్ధి సంస్థ సైంటిస్టులు అధికారులతో చర్చించి ఆదివాసీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల కు ఆర్థిక సహకారంతో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అభివృద్ధి కి సహకరించాలని కోరడం జరిగింది ఇందులో గిరిజన మత్స్య సహకార పారిశ్రామిక సంఘాల అధ్యక్షులతోపాటు సైంటిస్టు బి రవీందర్ డాక్టర్ నార శివుడు ఎన్ ఎఫ్ డి బి కన్సల్టెంట్ మరియు గిరిజన ఫిషరీస్ సహకార సంఘాల అధ్యక్షులు నార్లాపూర్ సొసైటీ అధ్యక్షులు మల్యాల మనోహర్ , వెంగ్లాపూర్ సొసైటీ అధ్యక్షుడు అల్లం సంజీవరావు, గంగారం సొసైటీ అధ్యక్షులు మల్లెల నాగేశ్వరరావు , మంగపేట మండలం నరసింహసాగర్ సొసైటీ అధ్యక్షుడు ఎట్టి పాపారావు , దొడ్ల సొసైటీ అధ్యక్షులు పాయం రాకేష్ , చిట్యాల సొసైటీ అధ్యక్షులు ఇరుప కృష? రావు , రాంపూర్ సొసైటీ అధ్యక్షులు ఈసం జనార్ధన్ , సర్వాయి సొసైటీ అధ్యక్షులు కోరం సంపత్ . శివాపూర్ సొసైటీ అధ్యక్షులు ఈసం సారయ్య, గారు తుపాకులగూఢెం సొసైటీ అధ్యక్షులు ఆలం భాస్కర్ పాల్గొన్నారు



## దశదినకర్మకు హాజరైన టీఎస్ జేయు ములుగు జిల్లా నాయకులు

ములుగు జిల్లా బ్యూరో: మార్చి 19 ( పల్లె వెలుగు జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన వి 5 ఛానల్ రిపోర్టర్ తోగరి శంకర్ దశదినకర్మకు టీఎస్ జేయు - ఎన్ యు జె ( ఐ) ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురువుల రాజువర్ధన్ ఆధ్వర్యంలో హాజరు కావడం జరిగింది. ఈ సందరరేగా టిఎస్ జేయు ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ మాట్లాడుతూ జర్నలిస్టుగా మనలో ఒకటిగా ఉంటూ అనుకోకుండా మరణించిన చెందిన తోగరి శంకర్ మృతికి తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కూనూరి మహేందర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలకు గంట ముందు చేరుకోవాలి..



**తాడ్వాయి తాసిల్దార్ జె సురేష్ బాబు పరీక్ష కేంద్రాల వసతులను పరిశీలించిన తాసిల్దార్, ఎంఈఓ**

ములుగు జిల్లా బ్యూరో మార్చి 19:(పల్లె వెలుగు )
తాడ్వాయి మండలంలో విద్యార్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు, పరీక్ష సమయానికి గంట ముందు చేరుకోవాలని తాడ్వాయి తాసిల్దార్ జె సురేష్ బాబు అన్నారు. ఈనెల 21 నుండి నిర్వహించబోయే పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లోని వసతులను, స్థానిక మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావుతో కలిసి, పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులకు డిస్క్ బల్లలు, తాగునీటి వసతి, విద్యుత్తు, మరుగుదొడ్ల సదుపాయాలను పరిశీలించారు. ఈ సందరరేగా స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. చూచి రాతలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

## పదవ తరగతి పరీక్షల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 19పల్లె వెలుగు ) ములుగు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ఎస్ ఎస్ సి పరీక్షల దృష్ట్యా ఉప్పనపల్లి, కన్నాయి గుడెం మండలం బస్సు ఉదయం 6.30 గంటలకు బదులుగా ఉదయం 7.30 కు మార్చ బడినది. అలాగే బండారు పల్లి మోడల్ స్కూల్ కి ఎస్ఎస్సి పరీక్షల దృష్ట్యా ప్రత్యేకంగా ఒక ట్రిప్ ములుగు బస్ స్టాండ్ నుండి ఉదయం 8.30 గంటలకు బండారు పల్లి కి నడపడం జరుగుతుంది. ఇట్టి బస్సు సౌకర్యాన్ని ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరగు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, బస్సు సమయం మార్పు నకు అందరు గమనించి, సహకరించాలని బుధవారం రోజున వరంగల్ -2 డిపో మేనేజర్ శ్రీమతి వి. జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh
Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499